RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



11 మార్చ్ 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:240

# నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు: హాజరైన సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ. నామినేషన్ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.

కాంగ్రెస్ కు మద్దతు పలికిన ఎంఐఎం

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ నేడు పూర్తి కానుంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాల కోసం నామినేషన్లు దాఖలు చేయగా, ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ నుండి అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసారు.

ఇక ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే ఈ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికింది ఎంఐఎం పార్టీ. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లకు మద్దతుగా ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ హాజరయ్యారు.

కాంగ్రెస్ నుంచి నలుగురు, బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి మాత్రమే పోటీలో ఉండటంతో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగే అవకాశం కనిపిస్తోంది.

ఇటీవల జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయ కేతనం ఎగరేసిన సంగతి తెలిసిందే.

## రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలపై సీఎస్ ఉన్నతాధికారులతో సమీక్ష



హైదరాబాద్, మార్చి 10 ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# కేటీఆర్ చెల్లని రూపాయి: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిమార్చి 10 కేటీఆర్ చెల్లని రూపాయని వ్యాఖ్యానించినారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరాష్ట్రానికి పనికొచ్చే అంశాలను ప్రస్తావించాలని మీడియా ప్రతినిధులకు సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి అనేక అంశాలను మీడియాతో పంచుకున్నారు.

అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలి బడ్జెట్‌లో ప్రాజెక్టులకు కేటాయించే నిధులు పరిమితంగానే ఉంటాయన్న కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని గతంలో మోదీ హామీ ఇచ్చినందునే తాము అడుగుతున్నామని స్పష్టం చేశారు. మెట్రో తానే తెచ్చానన్న కిషన్ రెడ్డి చెబుతున్నందునే తాము నిధులు తీసుకురమ్మని కోరుతున్నట్లు వివరించారు. జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణకు అడ్డు పడుతున్నది ఈటెల రాజేంద్రనేకదా అని ఎదురు ప్రశ్నించారు.

భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నప్పుడు కేంద్ర అధికారులుకానీ, మంత్రులుకానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి చర్చించాలి కదా అని నిలదీశారు. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కూడా ఎందుకు కిషన్ రెడ్డి హాజరు కావడంలేదని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్ బాధపడతాడనే కిషన్ రెడ్డి రాలేదా ? అని నిలదీశారు. హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధినే అన్ని ప్రాంతాలకు విస్తరించాలని తాము భావిస్తున్నామని పేర్కొన్నారు.

కేసీఆర్?ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చా తాము కులగణన చేసినందునే ఇతర పార్టీలు సైతం సామాజిక సమతుల్యత పాటించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తాము 39 సార్లు కాకుంటే 99 సార్లు పోతాం ఢిల్లీకి పోతాం తప్పేంటని ప్రశ్నించారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. సందర్భం వచ్చినప్పుడు తాము ఢిల్లీలో ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్?పై విమర్శలు చేయడానికి ప్రత్యేక హోదా ఎందుకని ప్రశ్నించినారు ముఖ్య మంత్రి స్థాయిలో తాను సరిపోనా అని నిలదీశారు. తాను పీసీసీ అధ్యక్షుడుగా కేసీఆర్?ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చానని స్పష్టం చేశారు.ఏపీతో సమస్య వచ్చేది కాదు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7.11 లక్షల కోట్లు మొత్తానికి నెలకు రూ.6500 కోట్లు అప్పులు కడుతున్నామన్నారు. రెండో పంట సాగు అంచనాకు మించి 55లక్షల హెక్టర్లలో సాగు అయ్యినట్లు వివరించినారు అందుకే అక్కడక్కడ నీటి కొరత ఏర్పడిందన్నారు. మేడిగడ్డ నీరు లేకుండానే అత్యధికంగా పంట సాగు చేసామన్న ఆయన తాను చెప్పేది అంతా అధికారిక లెక్కనేనని వివరణ ఇచ్చారు. పదేండ్లు కాలంలో కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టి ఉంటే ఇప్పుడు ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదని వ్యాఖ్యానించారు.

మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవమే కానీ బీజేపీ నాయకుడిలా ఆయన మాట్లాడితే ఎలా అని నిలదీశారు. గతంలో ఎప్పుడో ఇచ్చిన నోటిఫికేషన్లకు ఇప్పటి ఎస్సీ వర్గీకరణ వర్తించదని, ఏదైనా చెయ్యాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని వివరించారు. తాను వర్గీకరణ చేస్తే ఏలా అన్యాయం జరిగిందని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎం మాట్లాడుతున్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు.

## సామాజిక న్యాయం కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్.. ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్




నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:కులఘనన చేసినా.. ఎస్సీ వర్గీకరణ చేసినా. పార్టీ, ప్రభుత్వ, చట్ట సభల్లో బీసీ, ఎస్సి, ఎస్టీ లకు పదవులు ఇచ్చినా అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భాకవం లో మేడియా తో మాట్లాడుతూ మొదట వచ్చిన ఎమ్మెల్సీలలో బిసి లకు రెండు ఒక మైనార్టీకి ఇచ్చామని తర్వాత 2 రాజ్యసభ సీట్లు వస్తే ఒక సీటు యువ బిసి నేత అనిల్ కుమార్ యాదవ్ ఇచ్చామన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీలు అవకాశాలు వస్తే ఒక సీటు పొత్తు ధర్మంలో సీపీఐ కి ఇచ్చాము. వారు కూడా అక్కడ బిసి అభ్యర్థి కి ఇవ్వడం హర్షించదగ్గ విషయంమన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 3 వస్తే ఒక ఎస్టీ, ఒక ఎస్సీ, ఒక బిసి మహిళకు ఇచ్చాము..ముఖ్యమంత్రి రెడ్డి కి అవకాశం వస్తే పీసీసీ గా నాకు ఒక బిసి సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చారు. ఏ అవకాశం వచ్చినా బిసి లకు ఎస్సి, ఎస్టీ లకు ప్రముఖ స్థానం ఇస్తూ కాంగ్రెస్ మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. .అందుకే దేశంలో ఎక్కడా లేని విదంగా కుల ఘనన చేసి 56 శాతం బీసీ లు ఉన్నారని తేల్చి చెప్పాము. అసెంబ్లీ లో బిల్లు పెట్టి తీర్మానం చేసి దేశ వ్యాప్తంగా బిసి కులఘనన అయ్యేలా పోరాటం చేస్తాం..సామాజిక న్యాయానికి తెలంగాణ ప్రభుత్వం రోల్ మాడల్ గా ఉంటుంది..కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతంలోనే సామాజిక న్యాయం ఉంటుందన్నారు.

# మహిళా స్వాలంబనకు మద్దతుగా మరో అడుగు

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

### ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మేయర్, డిప్యూటీ మేయర్





హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 10: మహిళలు ఆర్థికంగా స్వాలంబన సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ ఏర్పాటు చేసుకున్న స్నేహిత సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మహిళలను వ్యాపారవేత్తలు గా రాణించేలా ప్రోత్సహిస్తుందన్నారు. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఆసక్తి గల స్వయం సహాయక సంఘాల మహిళలచే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేలా చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. మహిళా సాధికారితను ప్రోత్సహిస్తూ స్వయం ఉపాధికి ఊతం ఇచ్చే లక్ష్యంతో ప్రారంభించిన ఈ క్యాంటీన్ల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా నగర ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం, భోజనం అందుబాటులోకి వస్తుందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ క్యాంటీన్ వేగవంతంగా అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలందరూ వినియోగించుకొని తమ నైపుణ్యత, ఆసక్తి మేరకు రాణించాలన్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, కార్యాలయ ఉద్యోగులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు.జూబ్లీహిల్స్ సర్కిల్ కు చెందిన స్నేహిత స్వయం సహాయక సంఘానికి చెందిన ఐదు మంది మహిళలు రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఇట్టి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యు.సి.డి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, డి.సి ప్రశాంతి, అమీర్పేట్ ఎస్.బి.ఐ బ్రాంచ్ మేనేజర్, డి.పి.ఓ ఆశ, స్నేహిత స్వయం సహాయక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

11 మార్చ్ 2025 మంగళవారం

# తీరని దాహార్తిలో దేశ జనాభా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి.

కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది. దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి... కలెక్టర్

## ప్రతి దరఖాస్తు దారుకు కాల్ చేసి ఎల్.ఆర్.ఎస్. గురించి వివరంగా చెప్పాలి .

## మార్చి 31 లోగా ఎల్ ఆర్. ఎస్ కు దరఖాస్తు కు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలియపరచాలన్నారు.

## మండల కార్యాలయ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని సిబ్బందికి అవగాహన కలిపించాలి .

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :–** సోమవారం జిల్లా కేంద్రంలో గల మెదక్ సబ్ రిజిస్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఎల్.ఆర్.ఎస్. పై ,

ఆకస్మికంగా పరిశీలించారు.

ముందుగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల అమలు ను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లా అధికారులు, , మున్సిపల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ లు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

మున్సిపల్ వార్డులలో గ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎల్. ఆర్. ఎస్ పై ప్రజలకు అవగాహన పరచాలని తెలిపారు.

గతంలో లే అవుట్ చేసి 10 శాతం ప్లాట్లు విక్రయించుకొగా మిగతా 90 శాతం ప్లాట్లకు మార్చి 31 లోగా ఎల్ ఆర్. ఎస్ చేసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలియజేయాలని చెప్పారు.

మిగిలిన వారు కూడా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి ఒక్క అధికారి భాధ్యత తీసుకోవాలన్నారు. అందుకు కావల్సిన సిబ్బందిని నియమించుకోవాలన్నారు.

రుసుము చెల్లించిన దరఖాస్తును మున్సిపల్ వార్డ్ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ లు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు.

కలెక్టరేట్ లో మండల కార్యాలయాల్లో, మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీ ల్లో ఎల్.ఆర్.ఎస్. సమాచారాన్ని ప్రచారం చేపట్టాలని, గ్రామపంచాయతీ లలో ఫ్లెక్సీ లు ముద్రించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు.

మున్సిపాలిటీ లో బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని, ఫ్లెక్సీ పెట్టాలని, ఎల్. ఆర్. ఎస్ పై సభలు సమావేశాలు పెట్టి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎల్ బి సి టన్నెల్ సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం

## ప్రగాఢ సంతాపం ప్రకటించిన ఉన్నతాధికారులు




హైదరాబాద్ మార్చి 10డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం ౹ాఒఃఅ టన్నెల్ ఆఫీసులో డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్, సహాయక చర్యల్లో పాల్గొంటున్న విభాగాల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆదివారం జరిగిన సహాయక చర్యలను సమీక్షించి, పంజాబ్ రాష్ట్రానికి చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని వెలికితీసిన సహాయక బృందాలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన సహాయక చర్యలను మరింత వేగంగా, సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు. సహాయక బృందాలు పూర్తిస్థాయిలో పాల్గొని పనులను వేగంగా ముగించాలని ఆదేశించారు. ఈ దుర్ఘటనలో గురుప్రీత్ సింగ్ మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , గురుప్రీత్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వం మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించారని తెలియజేశారు. ఎస్ ఎల్ బి సి సొరంగం లో కొనసాగుతున్న సహాయక చర్యల నిర్వహణ కోసం అవసరమైన అన్ని రకాల వనరులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. టన్నెల్ ప్రాంతానికి సహాయక బృందాలు సులభంగా చేరుకునేందుకు వాహన సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సహాయక చర్యల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిరంతరాయంగా పని చేయడానికి అవసరమైన వసతులను అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొంటున్న అధికారులకు, సిబ్బందికి పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. టన్నెల్ వద్ద సహాయక సిబ్బంది అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి** కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులను ఆదేశించారుసోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రెవెన్యూ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, డీఆర్ఓ బి.వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 226 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 34 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 16, కరీంనగర్ రూరల్ తహేసీల్దార్ కార్యాలయానికి 14 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలి.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఆస్తిపన్ను బకాయిలను తప్పనిసరిగా చెల్లించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.

ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నిర్దేశిత లక్ష్యం చేరుకోకుంటే ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధుల విషయంలో ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధుల నుంచి నెలాఖరులోగా చెల్లించాలని ఆదేశించారు.

ఈజీఎస్ పనులు, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలి.

జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఈజీఎస్ పనులు , ఎస్డీఎఫ్ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో కిచెన్ షెడ్లు ప్రహరీ పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తూ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఎస్డీఎఫ్ పనుల గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. ఆర్అండ్ బీ,పంచాయతీరాజ్, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించేందుకు టోకెన్ నెంబర్ జనరేట్ చేయాలన్నారు. గ్రౌండింగ్ అయిన వాటికి ప్రోగ్రెస్ రిపోర్ట్, ప్రోగ్రెస్ అయిన వాటికి ఎంబీ రికార్డులు అవుతుండాలన్నారు.

మండలాల్లో ఎంపీడీవోలు, మునిసిపాలిటీల్లో కమిషనర్లు క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తూ.. పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులను యుద్ధ ప్రతిపదికన పూర్తి చేసుకోవాలన్నారు.

వ్యవసాయతేర భూములను గుర్తించాలి

నిర్దేశించిన గడువులోగా జిల్లాలో వ్యవసాయతేర భూములను గుర్తించాలని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలకు సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడారు. గ్రౌండింగ్ పనులు, సూపర్ చెక్, గ్రామాల్లో మార్కౌట్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. గ్రీవెన్స్, లాగిన్ లో ఉన్నవి క్లియర్ చేయాలని సూచించారు. ఇళ్ల వివరాలను నివేదిక రూపంలో అందించాలని సూచించారు.

# ప్రజావాణిలో వినతులు స్వీకరించిన కలెక్టర్

సిద్దిపేట ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 54 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాండిత్యానికి ప్రతిరూపం విద్వన్మణి రాజన్న శాస్త్రి

నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ధి పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్ఠులైన తాదూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను ప్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో "బలి పుష్ట విలసితం"అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమ య్యేలా, ఆయన ద్వర్థి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్థన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి" లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది. దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి "వైస్ ఛాన్సలర్" గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో "భువన విజయం' భారతా వరణం, శ్రీనాథ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు సంబంధించి చతుర్థ శతకం పేరున, 1987 లో "ఓరియంటల్ కాన్ఫరెన్స్" లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. "వసుమతీ వసుధాకరం" పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. "వింశతి శతా బ్దీయ సంస్కృత కావ్యామృతం" లో భారత.దేశ వాసులకు సుపరిచితులైన, 20 మంది మహాకవుల సరసన స్థానాన్ని పొందారు. షోడశ్రీ అనే 16 మంది భారతీయ సంస్కృత కవుల పరిచయంలో, రాజన్న శాస్త్రి కవిత్వం ముద్రితంగా నిలిచింది. "నిబంధ రత్న సముచ్చయము", సరస్వత సుషమం, సూర్యోదయం, సాగరికా, సంవిద్, అమృతలతా, సంస్కృత శోధనా, సంస్కృత భారతి, మధురవాణి లాంటి అనేక పత్రికలలో వచ్చిన తమ రచనలను సంకలనం గావించారు. 3,500 శ్లోకాలతో కూడిన "ధర్మపురి క్షేత్ర మహత్యం" క్రీస్తుశకం 930 నాటి, ప్రాచీన తాళపత్ర గ్రంథాల్ని, స్థానికులు పండితులు కశోజ్జల సదాశివ శాస్త్రికి సహకరించి, పరిష్కరించి, దేవస్థానానికి ప్రచురణార్థం అందజేశారు. లక్ష్మీ నరసింహ సుప్రభాతం, ప్రపత్తి, కాళేశ్వర స్తుతి, హరిహర స్తుతి లాంటి దేవత స్తుతులతో తమ కవిత మాధుర్యాన్ని రంగరించారు. తమ పాండిత్య ప్రతిభతో యావత్ దేశానికి బహుముఖీన సాహిత్య సేవలందించి, తెలంగాణ పూర్వ పండిత సంప్రదాయ వారసునిగా, ప్రతినిధిగా నిలిచిన కొరిడె రాజన్న శాస్త్రి, 2013 మార్చి 11న పాంచభౌతిక శరీరాన్ని త్యజించి, పర బ్రహ్మలీనులైనారు.

# పెన్సిలిన్ ఆవిష్కర్త ఫ్లెమింగ్

వెయ్యేళ్ల కాలంలోనే అతి గొప్ప ఆవిష్కరణగా, కోట్లాది మంది ప్రాణాలకు రక్షణగా గుర్తింపు పొందింది 'పెన్సిలిన్'. వైద్య శాస్త్రంలో అద్భుతమైన యాంటీ బయాటిక్ మందుగా పేరుపొందిన పెన్సిలిన్ పేరు చెప్పగానే వెంటనే స్ఫురించే పేరు అలెగ్జాండర్ ఫ్లెమిం గ్. తొలి యాంటీ బయోటిక్‌గా పేరొందిన ఆ మందును కనిపెట్టిన శాస్త్రవేత్తే అలగ్జాండర్ ఫ్లెమింగ్. ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగించే యాంటీ బయాటిక్. వేరే ప్రయోగం చేస్తుండగా జరిగిన చిన్న పొరపాటు వల్ల ఇది బయట పడడం విశేషం. పెన్సిలిన్ వల్ల క్షయ, న్యూమోనియా, టైఫాయిడ్ లాంటి ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి మానవాళికి రక్షణ కలుగుతోంది. దీన్ని కనిపెట్టినందుకు ఫ్లెమింగ్ 1945లో నోబెల్ బహు మతిని పొందారు. సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ (ఆగస్టు 6, 1881 – మార్చి 11, 1955) స్కాట్లాండుకు చెందిన జీవ శాస్త్ర వేత్త, వైద్యుడు. 1923 లో కనుగొన్న ఎంజైములు, లైసోజై ములు, 1928 లో కనుగొన్న ప్రపంచ మొట్ట మొదటి యాంటీ బయోటిక్ పెన్సిలిన్ ఆయన పరిశోధనల్లో ముఖ్యమైనవి. పెన్సిలిన్ కనుగొన్నందుకు ఆయన 1945లో హొవర్డ్ ఫ్లోరే, ఎర్నెస్ట్ బోరిస్ చైన్ లతో కలిసి వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నాడు. బ్యాక్టీరియాలజీ, ఇమ్యునాలజీ, కీమోథెరపీ మీద అనేక వ్యాసాలు రాశారు. స్కాట్లాండ్‌లో 1881 ఆగస్టు 6న రైతు కుటుంబంలో పుట్టిన ఫ్లెమింగ్, ఏడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసి షిప్పింగ్ కంపెనీలో గుమాస్తాగా చేరాల్సి వచ్చింది. అనుకోకుండా ఆస్తి కలిసి రావడంతో తిరిగి ఇరవయ్యేళ్ల వయసులో చదువును కొన సాగించడం ప్రపంచానికెంతో మేలు చేకూర్చింది. సెయింట్ మేరీస్ కాలేజీలో వైద్యవిద్యలో చేరి చురుగ్గా చదువుతూనే రైఫిల్ షూటింగ్, ఈత, వాటర్‌పోలో క్రీడల్లో బహుమతులు పొందుతూ ఉండేవారు. మేరీ మెడికల్ కాలేజీ నుంచి 1906 లో ఈయన డిగ్రీ తీసుకున్నారు. డిగ్రీ పొందాక పరిశోధనల్లో నిమగ్నమయ్యారు. మొదటి ప్రపంచ యుద్ధం ఫలితంగా 1918 లో మళ్ళీ సెయింట్ మేరీ మెడికల్ కాలేజీకి చేరారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలవడంతో సైనికులకు చికిత్స లు చేసే బృందానికి నాయకత్వం వహించారు. గాయాలకు సూక్ష్మ జీవుల వల్ల ఇన్ఫెక్షన్ సోకి చాలా మంది సైనికులు చనిపోవడాన్ని గమనించిన ఫ్లెమింగ్, యుద్ధా నంతరం బ్యాక్టీరియాపై పరిశోధన లు చేయసాగారు. లండన్ లోని సెయింట్ మేరీస్ హాస్పిటల్‌లోని ప్రయోగశాలలోని ఇన్‌క్యులేషన్ విభాగంలో ఫ్లెమింగ్ ఇన్ఫ్లుఎంజా వైరస్‌తో ప్రయోగాలు చేశారు. వాటిలో భాగంగా 'స్టెఫైలో కోకి' సూక్ష్మజీవులపై పరిశోధన చేస్తుండగా ఓ రోజున చిన్న పొర పాటు జరిగింది. ఆ బ్యాక్టీరియా ఉన్న పాత్రలను బల్లపై పెట్టి మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయారు. ఆ మర్నాడు వచ్చి చూస్తే బయటి వాతావరణం ప్రభావం వల్ల ఓ పాత్రలో నీలిరంగులో బూజులాంటి తెట్టు (ఫంగస్) కట్టి ఉండడం గమనించారు. చిత్రంగా ఆ బూజు ఆశించినంత మేరా పాత్రలో సూక్ష్మజీవులు నాశనమై కనిపించా యి. అంటే ఆ బూజులో సూక్ష్మ జీవులను చంపే పదార్థమేదో ఉందని తెలుసు కున్నారు. దాంతో ఫ్లెమింగ్ దానిపై పరిశోధ నలు చేసి చిన్న కుంచెలాగా ఉండే పదార్థాన్ని వేరుచేయ గలిగారు. లాటిన్‌లో పెన్సిలియమ్ అంటే చిన్న కుంచె అనే అర్థం ఉండడంతో దానికి 'పెన్సిలిన్' అని పేరు పెట్టారు. దాన్ని 1928లో కనిపెట్ట గా, మరిన్ని పరిశోధనలు చేసి ఓ మందుగా మార్చి వాడుకలోకి తీసుకు రావడానికి 17 సంవత్స రాలు పట్టింది. దీంతో యాంటీ బయాటిక్ యుగానికి నాంది పలికినట్టయింది. ప్రచురించిన నివేదికలలో ఫ్లెమింగ్ ఇలా అంటారు: ఒకరు కొన్నిసార్లు తాను వెతకని దాన్ని కనుగొంటారు. నేను సెప్టెంబర్ 28, 1928 న తెల్లవారు జామున మేల్కొన్న ప్పుడు, ప్రపంచం లోని మొట్ట మొదటి యాంటీ బయాటిక్ లేదా బ్యాక్టీరియా కిల్లర్‌ను కనుగొనడం ద్వారా ఔషధం మొత్తాన్ని విప్లవా త్మకంగా మార్చాలని నేను ఖచ్చితంగా అనుకోలేదు. కానీ నేను సరిగ్గా అదే చేశానని అనుకుంటు న్నాను. 1942 లో యునైటెడ్ స్టేట్స్‌లో స్ట్రెప్టోకోకల్ సెప్టిసిమియాకు మొదటి రోగికి విజయ వంతంగా చికిత్స అందించబడింది. రెండవ ప్రపంచ యుద్ధంలో సైనికుల మరణాలు మరియు విచ్ఛేదనం సంఖ్యను తగ్గించడానికి పెన్సిలిన్ సహాయ పడింది. రికార్డుల ప్రకారం, 1943 మొదటి ఐదు నెలల్లో 400 మిలియన్ యూనిట్ల పెన్సిలిన్ మాత్రమే అందుబాటులో ఉన్నా యి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసే సమయానికి, అమెరికా కంపెనీలు నెలకు 650 బిలియన్ యూనిట్లను తయారు చేస్తున్నాయి. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ స్కాటిష్ జీవశాస్త్రవేత్త, వైద్య రసాయన శాస్త్రవేత్త (ఫార్మకాలగిస్ట్) కాగా, ఆయన కనిపెట్టిన "ఎంజైము లైసోజైము(1923 ), అంటి బయోటిక్ ' పెన్సిలిన్(1928 ) ' ముఖ్యమైనవి. 1945లో వైద్య శాస్త్రానికి నోబెల్ బహుమానం ఈ పెన్సిలిన్ కనుగొన్నందుకు ఫ్లెమింగ్ తో పాటు హొవార్డ్ ఫ్లోరె, ఎర్నెస్ట్ చెయిన్ అనే మరో ఇద్దరు శాస్త్ర వేత్తలకు కూడా ఇచ్చారు.

# భక్తుల కల్పతరువు నారసింహుడు

ఫాల్గుణ శుద్ధ ద్వాదశిని నృసింహ ద్వాదశి అంటారు. నరసింహ ద్వాదశిగా ప్రసిద్ధి చెందిన గోవింద ద్వాదశి హోలీకి ముందు ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్ష ద్వాదశి తిథి నాడు వస్తుంది. భారత దేశంలోని అనేక వైష్ణవాలయాల్లో ఈ రోజున విశేషంగా ఉత్సవాలు జరుపు తారు. ఫాల్గుణ మాసంలో వచ్చే నృసింహ ద్వాదశి వైష్ణవ ఆలయా లను సందర్శించడం ద్వారా శుభఫలితాలు చేకూరుతాయని సాంప్రదాయ ఆచరణాసక్తుల విశ్వాసం. భగవంతుని అవతారాలలో అత్యద్భుత అవతారంగా చెప్పగలిగే అవతారం నారసింహావ తారం. సగం మనిషి సగం మృగం ఆకారంలో రూపు దాల్చడం నరసింహావతార ప్రత్యేకం. దుష్ట శిక్షణ శిష్ట రక్షణ సర్వాంత ర్యామిత్వం, భక్తుని మాటను నిజం చేయడం... నమ్మిన బంటును శాప విముక్తుని గావించడం, ఎన్ని నియంత్రణలు, వరాలున్నా వాటిని అధిగమించి భక్తుడు లేక వైరి కోరుకున్న విధంగానే శత్రు వధ చేయడం, సూక్ష్మం నుండి స్థూల రూపాన్ని ఏదైనా ధరించడం నరసింహావతారంలో విశిష్టతలు. శ్రీహరి (మనిషి జంతువు కాని) నరసింహ రూపంలో, పగలూ రాత్రిగాని సంధ్యా సమయాన, ఇంటా బయటా గాని గుమ్మంలో, భూమ్యాకాశాలు కాని తన తొడపై, హిరణ్య కశిపుని సంహరించాడు. ప్రహ్లాదుని మాటను యథార్థం చేసి, బ్రహ్మవరాన్ని గౌరవించి, తన అవతార తత్వాన్ని చాటాడు మహా విష్ణువు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కదిరి, అహోబిలం, యాదగిరి గుట్ట, సింహాచలం, మంగళగిరి, ధర్మపురి, జగ్గయ్యపేట, పాలెం, సింగరాయ కొండ, పెంచల కోన, చీర్యాల తదితరాలే గాక కర్నాటకలో మేల్కొటె, ఉడుపి, సావన దుర్గ, దేవరాయన దుర్గ తదితర నృసింహాలయాలు ప్రఖ్యాతాలు. భక్తుల కోరికలు నెరవేర్చే కల్పతరువులు. నృసింహ ద్వాదశి పవిత్ర దినాన గంగా, సరస్వతి, యమునా, గోదావరి వంటి పవిత్ర నదులలో స్నానాలు ఆచరిస్తారు. సూర్యోదయానికి ముందే లేచి నదుల్లో స్నానాలు చేస్తారు. నదులు అందుబాటులో లేనివారు సరస్సులోనైనా, నదుల దగ్గర కూడా స్నానాలు చేయవచ్చు. అలా చేస్తున్నప్పుడు గంగా దేవి, విష్ణువులను స్మరించుకోవాలి. ఈ రోజు భక్తులు గోవింద ద్వాదశి వ్రతం ఆచరిస్తారు. ఉపవాసాలు కూడా పాటిస్తారు. ఈ రోజున భక్తులు సాయంత్రం విష్ణు దేవాలయాలను సందర్శించి పూజల్లో, ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ రోజున విష్ణు నామ స్మరణ, శ్రీ నరసింహ కవచం పఠించడం విశేష ఫలితాలనిస్తుంది. శ్రీమహావిష్ణువు దశావతారాల్లో ఒకటైన నరసింహస్వామిని ఈ రోజున పూజించే వారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. ద్వాదశి నాటి గంగాస్నానం పాపాలను నశింపజేస్తుందని పురాణ వచనం. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం, మహిళలు సీతామాత పూజ, విష్ణుపూజ చేయడం వలన సకల సంపదలు చేకూరుతాయి. నృసింహ ద్వాదశి వ్రతమాచరించే భక్తులకు స్వామివారు ధైర్యం, నమ్మకం, భద్రత కల్పిస్తారని విశ్వసిస్తారు. నరసింహస్వామి సంబంధిత శ్లోకాలు రోజంతా చదువుకుంటూ ధ్యానం చేస్తే విశేషంగా లబ్ది పొందుతారు. వ్రతం చేసుకునే వారు వేకువ ఝామునే నిద్రలేవాలి. పారే నదిలో కానీ చెరువులో లేదా బావి వద్ద శిరస్నానం చేయాలి.. ఇలా చేస్తే దేహంశుద్ధి అవడమే కాకుండా పూజపై మనసు లగ్నమవుతుందని పెద్దలు చెబుతారు. నరసింహస్వామి దేవాలయంలో కానీ, ఇంటివద్ద స్వామి వారి పటం పెట్టుకొని వివిధ రకాల పూలు, పండ్లు ఉంచి నరసింహస్వామి శ్లోకాలను భక్తి శ్రద్దలతో చదువుతూ పూజ చేయాలి. స్వామివారిని తులసిమాలతో అలంకరించి, వడపప్పు, పానకం నైవేద్యంగా సమర్పించాలి. నరసింహ గాయత్రిని కానీ, శ్రీలక్ష్మి నరసింహ కరావలంబ స్తోత్రం, నరసింహ అష్టోత్తరం, నరసింహ సహస్ర నామాలను గానీ పఠిస్తే చాలామంచిదని పురాణాలు పేర్కొంటున్నాయి. ఉగ్రం వీరం మహావిష్ణుం/ జ్వలంతం సర్వతోముఖం/ నృసింహం భీషణం భద్రం/ మృత్యుమృత్యుం నమామ్యహం

ఉగ్రం అంటే... నృసింహుడు ఉగ్రమూర్తి. నరసింహుని హుంకారాన్ని విన్నంత మాత్రంలోనే అంతర్గత, బహిర్గత శత్రునాశనం జరుగుతుంది. వీరం అంటే.. సకల కార్యకారణాలకు మూలంగా వున్న శక్తినే వీరం అంటారు. నరసిం హుడు వీరమూర్తి. కనుక సకల కార్యకారణ స్వరూపుడు ఆయనే. మహావిష్ణుం అంటే... అన్ని లోకాల్లో అంతటా వుండే నరసింహ తత్వానికి ఈ నామం ప్రతీక. సకల జీవరాశులన్నిటిలోనూ తానే వ్యక్తంగానూ, అవ్యక్తంగానూ పరమాత్మ భాసిస్తాడు. జ్వలంతం అంటే... సకల లోకాల్లో, సర్వాత్మల్లో తన తేజస్సును ప్రకాశింపజేయడం ద్వారా వాటి ప్రకాశానికి కారణమైన తత్వమే జ్వలంత శబ్దానికి అర్థం. సర్వతోముఖం అంటే... ఇంద్రియ సహాయం లేకుండా సకల విశ్వాన్ని చూడగల పరమాత్మ తత్వమే సర్వతోముఖత్వం. నృసింహం అంటే.. సకల జీవుల్లో సింహం చాలా శ్రేష్ఠమైనది. అందుకనే పరమాత్మ లోకాలను ఉద్ధరించ దానికి శ్రేష్ఠమైన సింహాకృతి ప్రధానంగా నరసింహుడుగా ఆవిర్భవించాడు. భీషణం అంటే... నరసింహుని శాసనశక్తి ప్రతీక భీషణత్వం. అత్యంత భయంకరమైన రూపం ఇది. భద్రం అంటే.. భయాన్ని కలిగించే భీషణుడైన పరమాత్మే ఆ భయాన్ని పోగొట్టి అభయాన్ని కూడా ఇస్తాడు. ఇదే భద్రత్వం. మృత్యుమృత్యుం అంటే.. స్మరణ మాత్రం చేత అప మృత్యువును దూరం చేసేవాడు. మృత్యువుకే మృత్యువైన వాడు నరసింహుడు మాత్రమే. మృత్యువును కలిగించేదీ, మృత్యువును తొలగించేది కూడా ఆ స్వామి అనుగ్రహమే. ఓం నమో నృసింహాయ నమః అని 108 సార్లు స్వామి వారిని ధ్యానిం చినా విశేష ఫలితం లభిస్తుంది. అలాగే ఈ రోజున నరసింహ – స్వామి వారి దేవాలయాలను దర్శిస్తే వారి కృపకు పాత్రులవుతారు.

## మతం కన్న మానవత్వమే మిన్న

మతాలన్నీ మానవత్వాన్ని మాత్రమే బోధిస్తాయి. పరమత సహనం, శాంతియుత పౌర సమాజ జీవనం, వివిధ మతాల పట్ల అవగాహన కలిగి ఉండడం మనందరి కనీస భాధ్యత. ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్‌కు పైగా ప్రజలు పాటించే ఇస్లామ్ పౌర సమాజంలో నిగూఢంగా దాగి ఉన్న సంస్కృతి, వారసత్వం, విశ్వ శాంతియుత సహజీవనం లాంటివి ఇతర మతస్తులతో పాటు వివిధ ప్రాంతాల ఇస్లామ్ మతస్థులు కూడా ఒకరినొకరు అర్థం చేసుకోవాలని లక్ష్యంతో అమెరికన్ రచయిత, సినీ నిర్మాత జావేద్? మహమ్మద్? చొరవతో ప్రతి ఏట 11 మార్చి రోజున "వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్" పాటించడం 2010 నుంచి జరుగుతున్నది. కళలతో విషయ అవగాహన జరుగుతుందని, మత ప్రచారాలకు సినిమాలు కూడా ఉపయోగపడతాయని, పలు వేదికల్లో చర్చల ద్వారా మత సారాలను తెలుసుకోవచ్చనే భావనలకు రూపంగా ఈ వేదికలు పని చేస్తున్నాయి. కాలీగ్రఫీ లేదా చేతి వ్రాత ఆధారంగా కూడా ఖురాన్ బోధనలను, అరాబిక్ సామెతలు ప్రచారం చేయడం జరుగుతున్నది. ఇస్లామ్‌లోని మత వైవిధ్యాలు, విలక్షణతలు తెరపై చూపడంలో సఫలీకృతం అయిన ఆస్కార్ అవార్డు విజేత అస్గర్ ఫరాదీ లాంటి సినీ నిర్మాతల కృషి కూడా మరువలేనిది. వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్–2025 వేదికగా వివిధ మతాలు/నమ్మకాల మధ్య అవగాహన వారధి కట్టం నిరంతరం జరగాలి. ప్రాంతాలను బట్టి ఇస్లామ్ పాటించే వారి సంస్కృతి, ఆచార వ్యవహారాల్లో ఉన్న సారూప్యతలు, తేడాలను కూడా అర్థం చేసుకోవడానికి ఈ వేదికలు ఉపకరిస్తున్నాయి. ప్రపంచ ముస్లిమ్‌ల మధ్య నెలకొన్న వ్యత్యాసాలను చెరిపివేస్తూ చర్చలతో సమైక్య భావనలకు పట్టం కట్టడానికి సినిమాలు, కళలను మాధ్యమంగా తీసుకోవాలి. ముస్లిమ్‌ల వస్త్రధారణ, ఆహారపు అలవాట్లు, వివాహ వేడుకలు, ఇతర ఆచార వ్యవహారాల్లో ఉన్న తేడాలను ఆకళింపు చేసుకొని ఏకం కావడానికి ఈ దినోత్సవం వినియోగపడాలి. 'ముస్లిమ్' అంటే "దేవుడికి సమర్పణ" అని, 'ఇస్లామ్' అంటే " (దేవుడికి) లొంగిపోవడం" అని తెలుసుకోవాలి. ప్రవక్త, దేవుడి మధ్య జరిగిన సంభాషణగా "ఖురాన్"ను గుర్తిస్తారు. నేడు ముస్లిమ్‌ల్లో షియా, సున్నీలుగా విడిపోయి ఉన్నారు. వరల్డ్ డే ఆఫ్ ముస్లిమ్ కల్చర్, పీస్, డైలాగ్ అండ్ ఫిలిమ్ వేదికగా విద్యాలయాలు, ప్రార్థనామందిరాలు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమాల్లో పౌర సమాజ అవగాహనలు నిర్వహించడం జరుగుతున్నది. డిజిటల్ యుగంలో భూమి కుగ్రామం అయిన వేళ మతం కన్న మానవత్వం మిన్నయని, సుఖజీవనానికి శాంతి మంత్రం జరిపించాలని తెలుసుకొని మసులుకుందాం, మానవత్వానికి పట్టం కడదాం.

## నాగబాబుకు 50 లక్షలుపైగా అప్పులు

ఏలూరు, మార్చి 10,టాలీవుడ్ నటుడు నాగబాబు గురించి అందరికీ తెలిసే ఉంటుంది ఈయన ఒకప్పుడు సినిమాల్లో కీలకపాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇటీవల రాజకీయాల్లో బిజీగా ఉంటున్నాడు. తన తమ్ముడు పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నాడు. తమ్ముడిని ఎవరైన ఏదైనా అంటే అస్సలు ఊరుకోడు. సోషల్ మీడియా వేదికగా కడిగిపడేస్తాడు. నిత్యం ఏదొక విషయం పై మాట్లాడుతూ వార్తల్లో హైలెట్ అవుతున్నాడు. తాజాగా ఈయన ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచాడు. ఈ సందర్భంగా ఆయన తన ఆస్తుల వివరాలను బయట. అయితే అందులో చిరంజీవికి పవన్ కళ్యాణ్ కి అప్పు ఉన్నట్లు ఆయన తెలిపారు ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది..ఆయన తనపై ఎటువంటి క్రిమినల్ కేసులు లేవని చెప్పాడు. ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ప్రకారం, ఆయన వద్ద మ్యూచువల్ ఫండ్స్, బాండ్ల రూపంలో మొత్తం రూ. 55.37 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. నాగబాబు చేతిలో ప్రస్తుతం రూ. 21.81 లక్షల నగదు ఉండగా, బ్యాంకుల్లో రూ. 23.53 లక్షలు డిపాజిట్‌గా ఉన్నట్లు తెలిపారు. అలాగే, ఇతరులకు రూ. 1.03 కోట్లు అప్పుగా ఇచ్చినట్టు వెల్లడించారు. ఆయన వద్ద రూ. 67.28 లక్షల విలువైన బెంజ్ కారు, రూ. 11.04 లక్షల విలువైన హ్యుందాయ్ కారు ఉన్నాయని వివరించారు. నాగబాబు తన వద్ద రూ. 18.10 లక్షల విలువైన 226 గ్రాముల బంగారం, రూ. 16.50 లక్షల విలువైన 55 క్యారెట్ల వజ్రాలు ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, ఆయన భార్య వద్ద రూ. 57.9 లక్షల విలువైన 724 గ్రాముల బంగారం, రూ. 21.40 లక్షల విలువైన 20 కేజీల వెండి ఉన్నాయని తెలిపారు. మొత్తం రూ. 59.12 కోట్ల చరాస్తులు ఉన్నాయని తెలిపారు..అదే విధంగా భూమి వివరాలు కూడా పొందుపరిచారు.. రంగారెడ్డి జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో రూ. 3.55 కోట్ల విలువైన 2.39 ఎకరాల భూమి, మెదక్ జిల్లా నర్సాపూర్‌లో రూ. 32.80 లక్షల విలువైన 3.28 ఎకరాలు ఉన్నాయని తెలిపారు.. అలాగే మరో రూ. 50 లక్షల విలువైన 5 ఎకరాల భూమి, రంగారెడ్డి జిల్లా టేకులపల్లిలో రూ. 53.50 లక్షల విలువైన 1.07 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ మణికొండలో రూ. 2.88 కోట్ల విలువైన 460 చదరపు అడుగుల రెసిడెన్షియల్ విల్లా కలిగి ఉన్నట్టు పేర్కొన్నాడు. వాటి విలువ 11 కోట్ల వరకు ఉంటుందని ఆయన అన్నారు. ఆస్తుల విషయంతో పాటుగా అప్పులు ఉన్నట్లు తెలిపాడు. చిరంజీవి నుంచి రూ. 28.48 లక్షలు, తమ్ముడు పవన్ కళ్యాణ్ నుంచి రూ. 6.9 లక్షల రుణం తీసుకున్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. బ్యాంకుల్లో కూడా అప్పులు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇది హాట్ టాపిక్ అవుతుంది.. మరి ఈయన ఎన్నికల్లో పోటీ చేసి ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.. పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతమైన రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. ఇక నాగబాబు అన్న చిరంజీవి సినిమాల్లో బిజీగా ఉన్నారు.

# హోళి నుంచి అమరావతి పనులు...

అమరావతి, మార్చి 10 అమరావతి రాజధానినిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం. పనుల ప్రారంభానికి సంబంధించి ప్రభుత్వం ముహూర్తం సిద్ధం చేసింది. ఈనెల 12 నుంచి 15 మధ్య రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఖచ్చితమైన ముహూర్తాన్ని ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరిగే పరిస్థితి కనిపిస్తోంది. గత అనుభవాల దృష్ట్యా మూడు సంవత్సరాల్లో పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించింది. అన్ని విధాలా అమరావతి రాజధానిని అందుబాటులోకి తేవాలన్నది సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రణాళిక.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని విషయంలో కదలిక వచ్చింది. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధాని ఎంపిక జరిగింది. అందరి ఆమోదంతో ఏకాభిప్రాయంతో అమరావతిని ఎంపిక చేశారు. రాజధాని నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారింది. అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. అయితే మూడు రాజధానుల నిర్మాణం పూర్తి చేయడంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రాజధానిని శరవేగంగా పూర్తి చేయాలని సంకల్పంగా పెట్టుకుంది.కేంద్ర ప్రభుత్వం సైతం అమరావతి రాజధాని నిర్మాణానికి అన్ని విధాల సహకారం అందిస్తోంది. ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. మరోవైపు వివిధ సంస్థల ద్వారా పెట్టుబడి సేకరణ కూడా జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణానికి దాదాపు 40 వేల కోట్ల రూపాయలు సమీకరించింది కూటమి ప్రభుత్వం. మరోవైపు వివిధ సంస్థలు సైతం తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వచ్చాయి. ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం.. ఇంకోవైపు ప్రైవేటు సంస్థల భవనాల నిర్మాణం కూడా ప్రారంభం కానుంది. గత అనుభవాల దృష్ట్యా 2028 నాటికి అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని బలమైన సంకల్పంతో ముందుకు అడుగు వేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.2029 లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ సమయానికి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం. తద్వారా రాజధాని నిర్మాణం పూర్తి చేశామని.. తమను ఆశీర్వదించాలని ప్రజల వద్దకు వెళ్లేందుకు కూటమి ఆలోచనగా తెలుస్తోంది. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. తమ సొంత శాఖ కంటే రాజధాని నిర్మాణానికి ఆయన అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. విలువైన సమయాన్ని కేటాయిస్తున్నారు.

2029 కోసం ప్రణాళిక...

ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే ప్రజల్లోకి బలంగా వెళ్లాలని నిర్ణయించారు. అయితే అది బిజెపి, జనసేన లతో స్ట్రాంగ్ బంధానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ జపం పఠిస్తున్నారు. దీనికి కారణాలు లేకపోలేదు. చంద్రబాబు ఎక్కువగా సేఫ్ జోన్ చూస్తుంటారు. సేఫ్ గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఎన్నికల సమయంలో లాభనష్టాలు బేరీజు వేసుకొని అడుగులు వేస్తుంటారు. అందుకే 2024లో హిట్ అయిన కాంబినేషన్ కొనసాగాలని కోరుకుంటున్నారు. మూడు పార్టీల కలయిక సూపర్ హిట్ కావడంతోనే చంద్రబాబు.. 2029 లోను ఇదే రిపీట్ చేయాలని భావిస్తున్నారు. 2018లో ఎన్డీఏనుంచి బయటకు వచ్చిన చంద్రబాబు మూల్యం చెల్లించుకున్నారు. మోడీ ఆగ్రహానికి గురై అధికారానికి దూరమయ్యారు. గత ఐదేళ్లలో రాజకీయంగా ఇబ్బంది పడ్డారు. అందుకే మళ్ళీ అలాంటి తప్పు చేయకూడదని భావిస్తున్నారు. అందుకే జాతీయస్థాయిలో ప్రధాని మోదీని అనుసరిస్తున్నారు. వాస్తవానికి మోదీ చంద్రబాబు కంటే జూనియర్. ఈ విషయాన్ని చంద్రబాబు చాలా సార్లు చెప్పుకొచ్చారు కూడా. అయితే ఇప్పుడున్న రాష్ట్ర రాజకీయ సంక్లిష్ట పరిస్థితి దృష్ట్యా కేంద్రంతో ముందుకెళ్లాల్సిన అనివార్య పరిస్థితి చంద్రబాబుకి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఏ విషయంలో కూడా చంద్రబాబు ప్రశ్నించడం లేదు. వీలైనంతవరకు విధేయత ప్రదర్శిస్తూ వస్తున్నారు. హిందీని రాష్ట్రాల మీద రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తుండడం పై విపక్షాలు ఆగ్రహంతో ఉన్నాయి. మరోవైపు జనాభా ప్రాతిపదికన డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఈ విషయంలో నోరు మెదపడం లేదు.ఏపీలో పవన్ కళ్యాణ్ విషయంలో చంద్రబాబు ఎన్నడూ చూపని రాజకీయ ఉదారత చూపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కు ఏపీ డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారు. ఏపీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన ఫోటో పెట్టించారు. నాగబాబును ఎమ్మెల్సీ చేసి మంత్రిగా అవకాశం ఇస్తున్నారు. అయితే ఇక్కడే ఒక రకమైన పరిస్థితి కనిపిస్తోంది. కేంద్రంలో మోదీని, రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ను ప్రాధాన్యం ఇస్తే సరిపోతుందా.. తమ పరిస్థితి ఏంటని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా 21 మంది ఎమ్మెల్యేలు ఉన్న జనసేనకు నాలుగు మంత్రి పదవులు ఇస్తే.. ఏంటనేది ఇప్పుడు ప్రశ్న. ఇంకోవైపు బిజెపి సైతం తమకు మరో మంత్రి పదవి కావాలని కోరుకుంటుంది. అయితే చంద్రబాబుకు ఇవేవీ కనిపించడం లేదు.. ఇవేవీ వినిపించడం లేదు. ఆయన దృష్టి అంత 2029 ఎన్నికలపైనే ఉంది.

# ఇంట గెలవని... జగన్..రచ్చ గెలుస్తాడా

విజయవాడ, మార్చి 10, ఇంట గెలచి రచ్చ గెలవమన్నారు పెద్దలు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాత్రం ఇంట గెలవలేకపోతున్నారు. ఆయన కుటుంబసభ్యులే దూరమయ్యారు. రాజకీయాల్లో జగన్ కు ఇది చాలా ఇబ్బంది కరమైన పరిణామం. ఎందుకంటే .. కుటుంబ సభ్యుల మద్దతు లేని జగన్ ఇక జనం సపోర్టు ఎలా పొందుతారన్న ప్రశ్నకు వారి వద్ద నుంచి సమాధానం బహుశా రాకపోవచ్చు. 2019 ఎన్నికలకు ముందు వరకూ ఒక్కటిగా ఉండే వైఎస్ కుటుంబం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విడిపోయారు. కారణాలు బయటకు ఏవైనా చెప్పొచ్చు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవచ్చు. కానీ సామాన్య ప్రజలకు మాత్రం వైఎస్ కుటుంబంలోని విభేదాలే బయటకు కనిపిస్తాయి. గత ఎన్నికలలో వైసీపీ ఘోర ఓటమికి ఇది కూడా కారణమని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకుని తాను రాజకీయంగా ఎదిగి ఉండవచ్చు. కానీ 2014కు ముందు నుంచే జగన్ కు తల్లి విజయమ్మ, సోదరి వైఎస్ షర్మిల మద్దతు రాజకీయంగా పుష్కలంగా లభించేది. ఇద్దరూ అలుపెరగకుండా జగన్ విజయం కోసం పనిచేశారు.షర్మిల అయితే జగన్ జైలులో ఉన్న సమయంలో సుదీర్ఘ పాదయాత్ర చేసి సోదరుడికి అండగా నిలిచారు. విజయమ్మ కూడా రేయింబవళ్లూ జగన్ ను గెలిపించాలంటూ ఊరూ వాడ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి రాగలిగారు. వంద శాతం వీరి వల్లనే కాకపోయినా ముప్ఫయి శాతం మాత్రం వైసీపీ విజయంలో వీరిద్దరి పాత్ర ఉందన్నది ఎవరూ కాదనలేరు అదే 2024 ఎన్నికలకు వచ్చేసరికి జగన్ కు అంతా దూరమయ్యారు. తల్లి విజయమ్మ కూడా కుమారుడికి మద్దతుగా నిలవడం లేదు. అప్పుడప్పుడూ ఇడుపులపాయకు వచ్చినప్పుడు మినహా జగన్ ను ఆమె కలవడం లేదు. జగన్ వెళ్లి ఆమెను కలసి మాట్లాడింది. దీంతో పాటు ఆస్తుల తగాదాలు ఇప్పుడు మరింత దూరాన్నిపెంచాయి. న్యాయస్థానాలను ఆశ్రయిస్తుండంతో కుటుంబ సభ్యుల రచ్చ రాజకీయంగా జగన్ కే ఎక్కువ నష్టం చేకూరుస్తుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. వైఎస్ షర్మిలకు పోయేదేమీ లేదు. ఆమె అధికారంలోకి వస్తానని ఊహించుకోవడం లేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ పవర్ లోకి వచ్చే అవకాశం లేదు. దీంతో ఏదైనా నష్టం జరిగితే అది జగన్ కే జరుగుతుంది. ప్రతి కుటుంబంలో రక్త సంబంధీకుల మధ్య వైరుధ్యాలు,ఆస్తి తగాదాలున్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం వాటికి దూరంగా ఉండాలి. ప్రజాజీవితంలో ఉన్నప్పుడు జనం వాటిని గమనిస్తారు. సొంత తల్లిని, చెల్లిని జగన్ మోసం చేస్తే ఇక జనాన్ని ఎందుకు మోసం చేయరంటూ గత ఎన్నికల నుంచి టీడీపీ, జనసేన నేతలు పెద్దయెత్తు చేసిన విమర్శలు జనంలోకి బాగా చొచ్చుకు వెళ్లాయి. కానీ జగన్ మాత్రం పట్టించుకోలేదు. దీనికితోడు వైఎస్ వివేకాహత్య కూడా జగన్ గెలుపుకు ఆటంకంగా మారింది. ఇటు కుటుంబంలో ఎవరి మద్దతు లేకపోవడంతో పాటు పైగా విమర్శలు కూడా వారి నుంచి జోరుగా వస్తుండటం జగన్ కు రాజకీయంగా ఇబ్బందులే తప్ప భవిష్యత్ లోనూ ఇవి ఏమాత్రం సరికాదన్న కామెంట్స్ వైసీపీ నేతలే అంటుండటం విశేషం.

# వారసత్వ రాజకీయాలే

విజయవాడ, మార్చి 10, (న్యూస్ పల్స్)రెండు తెలుగు రాష్ట్రాలను వారసత్వ రాజకీయాలే శాసిస్తున్నాయి. కుటుంబ రాజకీయాలే ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల్లోనే ఇది ఎక్కువగా ఉంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీకి ఇది కొద్దిగా దూరమయినప్పటికీ ప్రాంతీయ పార్టీలు మాత్రం వారసత్వ రాజకీయాలు అందిపుచ్చుకుంటున్నాయి. వారిదే హవా నడుస్తుంది. వారికే పార్టీ పగ్గాలయినా.. ప్రభుత్వ పదవులయినా.. పార్టీ జెండా మోసిన వారిని కాకుండా కుటుంబ సభ్యులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. కానీ తప్పదు. వారు లేకుంటే నాయకత్వం లేదు. వారి వల్లనే పార్టీ నిర్మాణం దగ్గర నుంచి అవసరమైన అన్ని పనులు జరుగుతుండటంతో వారిని విస్మరించి, కాదని వేరే ఏమీ చేయలేని పరిస్థితి పార్టీ అధినేతలది తెలంగాణలో బీఆర్ఎస్ ఫక్తు కుటుంబ పార్టీగా ముద్ర పడింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన కుమారుడు కేటీఆర్ మంత్రిగా ఉన్నారు. మేనల్లుడు హరీశ్ రావు మంత్రిగా ఉన్నారు. కుమార్తె కల్వకుంట్ల కవిత రాజ్యసభ, పార్లమెంటు లేదంటే ఎమ్మెల్సీగానో పదవులు పొందారు. ఇక కేసీఆర్ సోదరుడు మేనల్లుడు సంతోష్ కుమార్ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. ఇలా అందరూ వాళ్లే. ఇదే పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమయిందన్న విశ్లేషణలు వినపడ్డాయి. అయినా అధికారం కోల్పోయిన తర్వాత కూడా ఆ నలుగురే పార్టీని నడుపుతన్నారు. అంతకు మించి వేరే ప్రత్యామ్నాయం లేదు. ఎందుకంటే వందల కోట్ల రూపాయల నిధులున్న పార్టీ బాధ్యతలను వేరే వారికి అప్పగించే సాహసాన్ని గులాబీ బాస్ చేయరనే చెప్పాలి.ఇక తెలుగుదేశం పార్టీలో కూడా ఏపీలో ఫక్తు వారసత్వ రాజకీయాలను నడుపుతుంది. మొన్నటి ఎన్నికల్లో ఐదు టిక్కెట్లు ఆ కుటుంబానికే దక్కాయి. చంద్రబాబు, లోకేశ్, నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి పురంధ్రీశ్వరి, శ్రీభరత్ లు టిక్కెట్లు పొంది చట్టసభలకు ఎన్నికయ్యారు. మంత్రి వర్గంలోనూ నారా కుటుంబం నుంచి ఇద్దరున్నారు. పార్టీ పదవులను కూడా వారిద్దరే చూసుకుంటున్నారు. దీంతో ఒక కుటుంబం చేతిలోనే పార్టీ ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అలాగే విపక్ష నేత వైసీపీ అధినేతజగన్ కూడా అదే తరహా రాజకీయాల నుంచి వచ్చారు. తండ్రి వైఎస్ వారసత్వరాజకీయాలను అందుకుని సొంత పార్టీ పెట్టుకున్నారు. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్ పనిచేస్తున్నారు. ఇక అధికారంలో ఉన్నప్పుడు జగన్ బంధువులు అనేక మంది టిక్కెట్లు పొందారు. పదవులు సాధించుకున్నారు. ఇలా ఈ రెండు పార్టీలూ వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేసినట్లే కనపడుతుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అయినా వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉంటారని భావిస్తే, ఆయన కూడా తనకుటుంబానికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న కామెంట్స్ పార్టీలో జోరుగా వినిపిస్తున్నాయి. నాదెండ్ల భాస్కర్ రావు వారసత్వాన్ని రాజకీయంగా ఆయన కుమారుడు నాదెండ్ల మనోహర్ అందిపుచ్చుకున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పోస్టుకు నాగబాబు నామినేషన్ వేయడంతో కొణిదల కుటుంబంలో మూడో వ్యక్తి పదవి పొందేందుకు రెడీ అయినట్లే. పార్టీ కోసం కష్టపడ్డారన్న పేరు మీద నాగబాబును ఎంపిక చేయడంతో మరోసారి వారసత్వ రాజకీయాలు ఏపీలో హాట్ టాపిక్ గా మారాయి. చిరంజీవి ఇప్పటికే కేంద్ర మంత్రిగా పనిచేసి రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. మరికొద్ది రోజుల్లో నాగబాబు కూడా మంత్రి అయితే ఒకే కుటుంబం నుంచి కేబినెట్ లో ఇద్దరు ఉన్నట్లే అనుకోవాలి. వారసులకు తప్ప పోస్టుల ప్రాధాన్యత మరెవ్వరికీ లేదన్నది వాస్తవం.

# పోసాని స్టేషన్ టూర్...



కడప, మార్చి 10, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనా అధినేత పవన్ కళ్యాణ్ మీద తీవ్ర అభ్యంతర పదజాలంతో విమర్శలు గుప్పించిన పోసాని కృష్ణమురళీ.. పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఒక కేసులో అరెస్టై రిమాండా ముగిసిన వెంటనే.. మరో కేసులో అరెస్టుకు రంగం సిద్ధమవుతోంది. ఒక కేసులో బయటకు వచ్చే లోగానే.. అటునుంచి అటే మరో కేసులో విచారణ పేరుతో పోలీసులు పట్టుకుపోతున్నారు. ప్రశాంతంగా సినిమా పరిశ్రమలో ఉన్న పోసాని.. తన నోటికి పని చెప్పడంతో ఇప్పుడీ పరిస్థితి కొని తెచ్చు?కున్నారు అంటున్నారు.. ఆయన సన్నిహితులు. ఇన్నాళ్టికి కానీ, అసలు రాజకీయాలు అంటే ఎలా ఉంటాయి, వాటి ప్రభావం ఏ తీరుగా ఉంటాయో తెలిసొచ్చేలా చేస్తున్నారు. కాగా.. ఈ మధ్య కడపలోని మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయినా.. ఆయన కోర్టులు, స్టేషన్ల చుట్టూనే తిరిగుతున్నారు. అందుకు కారణమేంటి. ఎన్నాళ్లు పోసాని కేసుల ఊబి నుంచి బయటపడే అవకాశాలు లేవు అనే చర్చ రాష్ట్రంలో తీవ్రంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే పోసానిపై రాష్ట్రంలో నమోదైన వివిధ కేసులు.. పోసాని బయటకు రాకపోవడాని కారణాల్ని తెలుసుకుందాం.ఆలోచనకు తోచిందే మాట, నోటికి వచ్చిందే విమర్శ అన్నట్లు వైసీపీ హయాంలో ప్రెస్మీట్లల్లో తీవ్రమైన అభ్యంతర, వివాదాస్పద వ్యాఖ్యాలు చేసిన పోసాని కృష్ణమురళీపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలో కేసులు నమోదవుతున్నాయి. వీటిలో ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ఉపయోగించడం వంటి కారణాలతో నమోదైన కేసులే అధికం. ఏఏ జిల్లాల్లో కేసులు నమోదు చేశారు అంటే..

కడప జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లల్లో పోసాని కృష్ణ మురళీపై పోలీసు కేసు నమోదైంది. పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీసీ సెల్, ఎస్సీ సెల్ నేతలు ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. పోసాని పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు పోలీస్ స్టేషన్‌లోనూ ఇలాంటి కేసే నమోదైంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు. ఇలాగే.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం పోలీస్ స్టేషన్లో, కృష్ణా జిల్లా గుడివాడ పోలీస్ స్టేషన్ పరిధిలో, అనంతపురం జిల్లాలో ఇలా.. రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి చివరి నాటికి దాదాపు 50కి పైగా పోలీసు కేసులు నమోదైయ్యాయి. ఇవ్వన్నీ.. ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, మాటలపైనే నమోదైయ్యాయి.పోసానిపై నమోదైన కేసుల్లో చాలా వరకు భారతీయ న్యాయ స్మృతి (ఃబొ) 2023 లోని వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. వాటిలో.. వ్యక్తిగత అవమానం చేయడం(సెక్షన్ 323), ఇతరుల గౌరవాన్ని హననం చేయడం లేదా తప్పుడు ఆరోపణలు చేయడం(సెక్షన్ 499), ఉద్దేశపూర్వకంగా అవమానించడం ద్వారా శాంతి భంగం చేయడానికి ప్రేరేపించడం(సెక్షన్ 504), ఇతరులను బెదిరించడం లేదా హాని చేయాలని బెదిరించడం( సెక్షన్ 506), గోప్యంగా లేదా గుర్తు తెలియని విధంగా బెదిరింపులు పంపించడం(సెక్షన్ 507), మహిళల వినయం అవమానపరిచే చర్యలు(సెక్షన్ 509) వంటి సెక్షన్లను జోడించారు.సినీ నటుడు, వైఎస్ఆర్సీపీ నాయకుడు పోసాని కృష్ణమురళీపై ఏపీలోని అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో తొలిసారిగా 2025 ఫిబ్రవరి 24న అరెస్టు చేశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పోసానిని అరెస్టు చేసిన పోలీసులు.. రైల్వే కోడూరులో విచారించి, అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచగా.. 14 రోజుల రిమాండ్ విధించడంతో.. రాజం పేట సబ్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి ఏపీ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పోలీసు కేసులు నమోదవుతూనే ఉన్నాయి.పోసానికి అన్నమయ్య జిల్లాలోని ఓబులాపురంలో నమోదైన కేసులో బెయిల్ మంజూరు అయ్యింది. కానీ.. రాష్ట్రంలోని మిగతా కేసుల్లో ఆయపై నమోదైన కేసుల కారణంగా.. ఇంకా విడుదల సాధ్యం కాలేదు. తాజాగా.. పోసాని కృష్ణ మురళీపై విజయవాడలోని ఓ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా.. కర్నూలు జిల్లా జైలు నుంచి పీడీ వారెంట్ పై విజయవాడకు తీసుకువచ్చారు.. భవానీ పురం పోలీసులు?. వైద్య పరీక్షల అనంతరం విజయవాడలోని సీఎంఎం కోర్టులో హాజరుపర్చగా.. ఈ నెల 20 వరకు పోసాని రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సహా మంత్రులు, వారి కుటుంభ సభ్యులు, వారింట్లో వాళ్లను, మీడియా సంస్థలపై ఇష్టానుసారం.. అసభ్యకర పదజాలంతో దూషించారని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ.. జనసేన నేత శంకర్ ఫిర్యాదుతో విజయవాడలోని భవానీపురం పోలీసులు పోసానిని అరెస్టు చేశారు.తనపై అక్రమ కేసులు పెట్టారంటూ ఆరోపిస్తున్న పోసాని కృష్ణ మురళి.. ఒకే విధమైన కేసులు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెట్టి.. తనను ఇష్టానుసారం తిప్పుతున్నారంటూ పోసాని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గుండె జబ్బు ఉందని, పక్షవాతం లాంటి రుగ్మతలు వేధిస్తున్నాయని కోర్టులో న్యాయమూర్తి ముందు పోసాని వివరించారు. అలా.. ఒక చోట నుంచి మరోచోటకు పోసాని కృష్ణ మురళీ జైళ్లు తిరుగుతూనే ఉన్నారు. ఈ కేసులు ఎప్పుడు ముగుస్తాయి, ఎన్నటికి బయటపడతాడు అన్నది మాత్రం.. ఇంకా సస్పెన్స్ గానే ఉంది.

# శ్రీశైలానికి భూగర్భ మార్గం

కర్నూలు మార్చి 10,ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే ప్రధాన మార్గాల్లో హైదరాబాద్ ? శ్రీశైలం జాతీయ రహదారి ఒకటి. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. రాయలసీమ ప్రాంతాలకు వెళ్లేవారు చాలామంది ఈ రహదారి ద్వారానే ప్రయాణిస్తుంటారు. అయితే, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు తద్వారా వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు ఈ జాతీయ రహదారి విస్తరణకు కేంద్రం రెడీ అయింది. అయితే, ఈ మార్గంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఉండటంతో 30 అడుగుల ఎత్తులో 62.5 కిలో మీటర్లు మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు.

ఇందుకోసం కొద్ది నెలల క్రితం అధ్యయనం కూడా చేశారు. తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ కాకుండా భూగర్భం గుండా రహదారి నిర్మించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టులో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులతోపాటు ఎన్టీసీఏ (జాతీయ పులుల సంరక్షణ మండలి) అనుమతులు కూడా అవసరం ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో రాత్రి 9 నుంచి ఉదయం 6గంటల వరకు రాకపోకలకు నిషేధం ఉంది. పెద్ద పులులు, ఇతర వన్యప్రాణుల సంచారం రాత్రివేళ ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అయితే, తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే వన్య ప్రాణులపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మార్గంమధ్యలో ఫర్హాబాద్ గేటు వద్ద ఇరువైపులా ర్యాంపుల నిర్మాణానికి జాతీయ ఉపరితల రవాణాశాఖ అధికారులు ప్రతిపాదించగా అటవీశాఖ తిరస్కరించింది. మార్గంమధ్యలో ఎక్కడా ర్యాంపులు ఉండొద్దని స్పష్టం చేసింది.అటవీశాఖ అనుమతులు రావడం కష్టంగా మారడంతో హైదరాబాద్ ? శ్రీశైలం రహదారి విస్తరణకు ఎలివేటెడ్ కారిడార్ కు బదులుగా భూగర్భమార్గంపై కేంద్రం దృష్టిసారించింది. భూగర్భ రహదారి నిర్మిస్తే అటవీ, ఎన్టీసీఏ అనుమతుల సమస్య ఉండదు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రతిపాదనపై కేంద్రం ఆలోచన చేస్తోంది.

ఈ మేరకు అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. కొద్దివారాల్లో అధ్యయనం ప్రక్రియను మొదలుపెట్టే అవకాశం ఉంది.ఎలివేటెడ్ కారిడార్ అంచనా వ్యయం రూ. 7వేల కోట్లు. అదే భూగర్భ మార్గమైతే కిలో మీటర్ కు రూ.200 కోట్ల చొప్పున రూ.10వేల కోట్ల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రహదారి అనేక మలుపులతో ఉంది. భూగర్భమార్గం ద్వారా అయితే నేరుగా ఉంటుంది. అయితే, భూగర్భ మార్గంపై అధ్యయనం చేసిన తరువాత హైదరాబాద్ ? శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## బోల్తా పడ్డ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు..
## ముగ్గురికి తీవ్ర గాయాలు




ఏలూరు ఏలూరు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సోమవారం ఉదయం బోల్తా పడింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా.. మిగిలినవారికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విశాఖ నుంచి గుంటూరు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపడుతోంది. క్షతగాత్రులు గుంటూరు విశాఖపట్నం అనకాపల్లి ప్రాంతాల వారుగా గుర్తించారు

# తండ్రి బాటలోనే మెచ్యూర్డ్..

# రాటు దేలుతున్న లోకేష్

గుంటూరు, మార్చి 10, నారా లోకేశ్.. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పరిచయం అక్కరలేని నేత. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయకుడు వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చాడు. అయితే ఇంగ్లిష్ మీడియం చదువులు, రాజకీయ అనుభం లేకపోవడంతో మొన్నటి వరకు ఇబ్బంది పడ్డారు. కానీ, ఇప్పుడు బాగా రాటుదేలుతున్నారు. మెచ్యూర్డ్ రాజకీయాలు చేస్తున్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయకుడు రాజకీయ వారసుడు నారా లోకేశ్ తండ్రి విజనరీ. భవిష్యత్‌ను అంచనా వేసి పనులు చేయగల నేర్పరి. అయితే ఆయన వారసుడిగా వచ్చిన లోకేష్ తండ్రి వ్యూహాలను అందుకోగలరా అన్న డౌట్లు చాలా మందిలో ఉన్నాయి. టీడీపీలోనూ ఈ విషయంలో అనుమానాలు ఉన్నాయి. అయితే.. అందతా గతం అంటున్నారు లోకేశ్‌ను దగ్గరి నుంచి గమనిస్తున్నవారు. లోకేశ్ ఇప్పుడు బాగా రాటుదేలుతున్నారు. గడిచిన ఐదేళ్లు విపక్షంలో ఉన్న సమయంలో లోకేష్ తనలోని నాయకత్వ ప్రతిభకు పదును పెట్టారు. యువగళంపేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర లోకేశ్‌తోపాటు పార్టీకి మంచి మైలేజీ తెచ్చింది. ఇప్పుడు టీడీపీ వ్యవహారాలను మొత్తం తానే చూసుకుంటున్నాడు. అదే సమయంలో మిత్రపక్షం జనసేనతో బంధం మరింత బలోపేతం చేస్తున్నారు. జన సేనాని పవన్ కళ్యాణ్‌ను పవనన్న అని పిలుస్తూ మెచ్యూర్డ్‌గా పాలిటిక్స్ చేస్తున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా వదలకుండా పవన్‌ను కలుపుకుపోతున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి మాజీ సీఎం జగన్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ అని సెటైర్లు వేశారు. దానిపైనా లోకేశ్ రియాక్ట్ అయ్యారు. పవన్ జోలికి వస్తే కబడ్దార్ అని వైసీపీ అధినేతకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పవన్ సత్తా ఏమిటో ఆయన స్థాయి ఏమిటో లోకేశ్ వివరించిన తీరు జనసైనికులను సైతం ఆకట్టుకుంది. మరో అంశంలో కూడా లోకేశ్ జన సేనానిని మనసారా అభినందించారు. ఇక జనసేన తరఫున ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి వచ్చిన నాగబాబుతరఫున లోకేశ్ కూడా వచ్చారు. నాగబాబుతో కలిసి అడుగులు వేశారు. ఆయన నామినేషన్ దాఖలుచేసినంతసేపు ఆయన వెంటే ఉన్నారు. నాగబాబుతో కరచాలనం చేసి స్వాగతం పలికారు. ఇవన్నీ లోకేష్ పొలిటికల్ మెచ్యూరిటీకి నిదర్శనం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇక పవన్‌ను? నారా లోకేశ్ పవనన్నా అని వేదికల మీద సంబోధించడం, అల్లుకుపోవడం మిత్రపక్షానికి ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది. నారా చంద్రబాబు నాయకుడు ప్రతీ విషయాన్ని దూరదృష్టితో ఆలోచిస్తారు. ఇప్పుడు లోకేశ్ కూడా తండ్రి బాటలోనే అడుగులు వేస్తున్నారు. మిత్రుల మనసులు ఆకట్టుకుంటున్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంలో టీడీపీ పెద్ద పార్టీ. జనసేన, బీజేపీ అవసరం లేకుండానే ప్రభుత్వం నడపగలదు. కానీ, లోకేష్ అలా వ్యవహరించడం లేదు. మిత్రపక్షాలకు సముచిత గౌరవం ఇస్తున్నారు. మిత్ర ధర్మం పాటిస్తున్నారు. మిత్రులను దూరం చేసుకోవాలని టీడీపీ అనుకోవడం లేదు. మిత్రులను పల్లెత్తు మాట కూడా పడనివ్వడం లేదు. వారికి దెబ్బ తగిలితే తనకు తగిలినట్లు భావిస్తున్నారు. అందుకే పవన్, లోకేశ్ వ్యూహాలు అదుర్స్ అంటున్నారు టీడీపీ, జనసేన శ్రేణులు.

# వివేక హత్య కేసు

# నిందితుల అనుమానస్పద మరణాలు...



కడప, మార్చి 10, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సినిమా క్రైమ్ను తలపిస్తోంది. ఈ కేసుకు సంబంధించిన కీలక సాక్షులు, అనుమానితులు ఒకరి తర్వాత ఒకరుగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటి వరకు ఒకరిద్దరు కాదు, ఏకంగా ఆరుగురు మరణించారు. వీరందరి మరణాలు ఒకే రీతిన ఉండడం, అవన్నీ సహజ మరణాలుగానే రిపోర్టు అవుతుండడం అనుమానాలకు తావిస్తోంది. తాజాగా ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న అనుమానాస్పద స్థితిలో మరణించడం, తన తండ్రికి అందించిన వైద్య చికిత్సపై అనుమానాలు ఉన్నాయని రంగన్న కొడుకు కాంతారావు ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ మరణాల వెనక సందేహాలు మరింతగా బలపడుతున్నాయి. వివేకా హత్య కేసు నిందితులే ఈ చావుల వెనక ఉన్నారనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో, ఈ మరణాలన్నింటిపైనా సమగ్ర దర్యాప్తు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఆయన ఓ మాజీ ఎంపీ.. అంతే కాదు.. ఓ మాజీ సీఎంకు సోదరుడు.. ఆ జిల్లాలో అతిపెద్ద రాజకీయ కుటుంబానికి ఆయన ముఖ్యనేత. అలాంటి ఆయన తన సొంతింట్లో క్రూరంగా హత్యకు గురయ్యారు. అనుమానితులున్నారు... ఆధారాలున్నాయి. సాక్ష్యాలూ ఉన్నాయి. ఆరేళ్లు అయినా ఆ కేసుకు అతీగతీ లేదు. అంతలోనే ఆ కేసుతో సంబంధం ఉన్న ఒక్కొక్కరూ చనిపోతున్నారు. అందుకే అనుమానాలు మరింత పెరుగుతున్నాయి. కడప జిల్లాలోని పలుకుబడి కలిగిన నేత వైఎస్ వివేకానంద రెడ్డి హత్య గురించే ఇదంతా అని మీకు ఇప్పటికే అర్థం అయి ఉంటుంది. చాలా కాలంగా రాజకీయ నాయకులు, మీడియా కూడా బాగా మాట్లాడి మాట్లాడి వదిలేసిన ఈ కేసు గురించి మళ్లీ చెప్పుకోవడానికి కారణం.. ఈ కేసులో ప్రధాన సాక్షి వాచ్‌మెన్ రంగయ్య మరణం. చూడటానికి సహజమరణంలానే కనిపిస్తోంది కానీ ఈ కేసులో ఇంతకు ముందు జరిగిన సంఘటనలు... కేసులోని సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో ప్రతీ విషయాన్ని అనుమానించాల్సి వస్తోంది. ఇప్పటి వరకూ ఇలా ఆరుగురు చనిపోయారు. జనంలో అనుమానాలుండటమే కాదు.. ఇప్పుడు పోలీసుశాఖ కూడా ఈ గొలుసుకట్టు మరణాల తీగను పట్టుకుంది. మరి డొంక కదులుతుందో లేదో చూడాలి. అసలు ఈ కేసుపై ఎందుకు అనుమానాలంటే.. అప్పట్లో జరిగిన వ్యవహారాలు అలాంటివి మరి. ఆరేళ్ల కిందట వివేకా మర్డర్ జరిగిన దగ్గర నుంచి.. నిన్న రంగయ్య చనిపోయిన వరకూ అనేక మలుపులు తిరిగింది ఈ కేసు. ఈ హత్యలో ఉన్న కోణాలే కాదు.. ఆరేళ్ల కిందట రాష్ట్ర రాజకీయ రంగాన్నే మలుపతిప్పింది కూడా. అసలు ఈ మొత్తం వ్యవహారంలో ప్రతీ అడుగులోనూ ఒక్కో ట్విస్ట్ ఉంది. వరుసగా ఏం జరుగుతూ వచ్చిందో ఒక్కసారి గుర్తు చేసుకుందాం. 2019, మార్చ్ 15 తెల్లవారుజామున రక్తపుమడుగులో పడి ఉన్న వివేకానందరెడ్డిని గుర్తించారు. ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చి రాత్రి ఇంట్లో పడుకున్న ఆయన్ను లేపేందుకు ఆయన పీఏ కృష్ణారెడ్డి తెల్లవారుజామున ఇంటికి వెళ్లారు. ఎంతకూ నిద్రలేవకపోవడంతో వెనుక నుంచి తలుపులు తెరిచి వివేకా రక్తపు మడుగులో పడిపోయినట్లు గుర్తించారు.

**నారాయణయాదవ్, జగన్ వాహన డ్రైవర్, సాక్షి :**
వివేకా అంత్యక్రియలకు హాజరయ్యేందుకు జగన్, భారతి రెడ్డి హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గం ద్వారా పులివెందులకు వచ్చారు. అప్పుడు వారి వాహనాన్ని నడిపిన నారాయణ 2019 డిసెంబరులో చనిపోయారు. అనారోగ్యంతో మరణించాడని ప్రచారం జరిగింది. రాష్ట్ర పోలీసుల సిట్ ఎంక్వైరీ వేగం అందుకుంటున్న సమయంలో నారాయణ మరణించడం అనుమానాలకు తావిచ్చింది. హైదరాబాద్ నుంచి పులివెందుల వరకు సాగిన ప్రయాణంలో జగన్, భారతి, అవినాష్‌రెడ్డి తదితరుల మధ్య వివేకా మరణానికి సంబంధించిన ఫోన్ సంభాషణలు జరిగాయని, కారు నడుపుతున్న నారాయణ యాదవ్ అవి విన్నారనే కంప్లైంట్స్ ఉన్నాయి. దీంతో ఆయన్ను కీలక సాక్షిగా విచారించాల్సి ఉంది. అయితే, విచారణకు పిలవకముందే అతను మరణించడం అనేక అనుమానాలకు తావిచ్చింది.

**బి.రంగన్న, వాచ్‌మన్, హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి**
వాచ్‌మన్ బి.రంగన్న వివేకా ఇంటి వద్ద కాపలా ఉండేవాడు. ఆ రోజు వివేకా హత్యలో పాల్గొన్న వారిని ఆయన ప్రత్యక్షంగా చూశారు. అంతేకాదు షేక్ దస్తగిరి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకరరెడ్డి, సునీల్ యాదవ్ ఈ హత్య చేసినట్టు మేజిస్ట్రేట్ ముందు, సీబీఐ ముందు వాంగ్మూలం కూడా ఇచ్చారు. రంగన్న వాంగ్మూలం తర్వాతనే అవినాష్‌రెడ్డి, శివశంకరరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరుల ప్రమేయం వెలుగు చూసింది. ఈ హత్య గురించి బయటకు చెబితే చంపేస్తానంటూ గంగిరెడ్డి తనను బెదిరించారని కూడా రంగన్న వాంగ్మూలం ఇచ్చారు. ఆ విధంగా హత్య కేసులో అత్యంత కీలకంగా ఉన్న సాక్షి రంగన్న 2 రోజుల క్రితం అనుమానాస్పదంగా మరణించారు. తొలుత అస్వస్థతకు గురయ్యారని పులివెందుల దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. తన తండ్రికి గతేడాది కాలికి గాయమైందని, పులివెందుల, కడప, హైదరాబాద్, తిరుపతి ఇలా ఎన్ని ఆసుపత్రులు తిప్పినా తగ్గలేదు. తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స వివరాలు అడిగితే పోలీసులు ఇవ్వలేదు. ఆ ట్రీట్మెంట్ పైన తమకు అనుమానాలున్నాయని రంగన్న భార్య, కొడుకు కాంతారావు ఆరోపిస్తున్నారు.

**కల్లూరి గంగాధర్‌రెడ్డి, కీలక సాక్షి :**
హత్య కేసులో ముఖ్యమైన సాక్షుల్లో కల్లూరు గంగాధర్‌రెడ్డి (40) ఒకరు. ఆయన 2022 జూన్‌లో చనిపోయారు. అనారోగ్యంతో మరణించారని అప్పట్లో ప్రచారం జరిగింది. హత్య కేసు దర్యాప్తు కోసం అ:ఎ బృందాలు పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం, వైఎస్ అవినాష్‌రెడ్డి ఇళ్లు, వివేకానందరెడ్డి నివాసం, ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రి పరిసరాల్లో సోదాలు నిర్వహించారు. ఇది జరిగిన వెంటనే గంగాధర్‌రెడ్డి సందేహాస్పద స్థితిలో మరణించారు. వివేకాను హత్యను తనపై వేసుకుకుంటే రూ.10 కోట్లు ఇస్తారని దేవిరెడ్డి శివశంకరరెడ్డి తనతో అన్నారని, ఆ ఆఫర్ను తాను తిరస్కరించానని గంగాధర్‌రెడ్డి సీబీఐకి చెప్పారు. ఆ తర్వాత మాట మార్చి సీబీఐ బలవంతం చేస్తేనే అలా చెప్పానని అన్నారు. ఆ తర్వాత కొన్నాళ్లకే గంగాధర్‌రెడ్డి అనుమానాస్పదంగా మరణించారు.

**కటికరెడ్డి శ్రీనివాసులరెడ్డి, అనుమానితుడు :**
వైఎస్సార్ జిల్లా కసనూరు గ్రామానికి చెందిన కటికరెడ్డి శ్రీనివాసులరెడ్డి (57) వివేకా హత్య కేసులో అనుమానితుడు. ఈ హత్య ప్లాన్ గురించి అతనికి, అతని బావ పరమేశ్వరరెడ్డికి ముందే తెలుసు అనే సందేహాలు ఉన్నాయి. పరమేశ్వరరెడ్డి నార్కో టెస్టుకు హాజరై తిరిగొచ్చిన కొన్ని రోజుల్లోనే శ్రీనివాసులరెడ్డి చనిపోయారు. రాష్ట్ర పోలీసు సిట్ ఈ కేసును విచారిస్తున్న సమయంలో 2019 సెప్టెంబరులో మరణించారు. అయితే, తన మరణానికి సిట్‌లోని ఇన్‌స్పెక్టర్ కారణమంటూ అప్పటి ముఖ్యమంత్రి జగన్ కు ఆయన రాశారని చెప్పిన రెండు లేఖల్ని పోలీసులు శ్రీనివాసుల రెడ్డి కుటుంబసభ్యుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ లేఖలు ఆయన రాయలేదనే సందేహాలున్నాయి. శ్రీనివాసులరెడ్డి శరీరంలో లివర్, కిడ్నీ మధ్య భాగంలో రక్తపు ఆనవాళ్లు ఉన్నాయని ఫోరెన్సిక్ రిపోర్టు తేల్చింది. అవేంటో తేల్చకుండానే పోలీసులు కేసు మూసేశారు.

**డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డి, సాక్షి :**
వివేకా కేసులోని కీలకమైన సాక్షుల్లో వైఎస్ అభిషేక్‌రెడ్డి (36) ఒకరు. వివేకా మరణించినట్టు దేవిరెడ్డి శివశంకరరెడ్డి తనకు ఫోన్ చేశారని, వెళ్లి చూస్తే రక్తపు, వివేకా నుదుటిపై గాయాలు కనిపించాయని, ఇది హత్యగానే భావించానని 2021 ఆగస్టులో సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారు. అవినాష్‌రెడ్డి, శివశంకరరెడ్డి, ఎర్ర గంగిరెడ్డి దీన్ని గుండెపోటుగా చిత్రీకరించారని ప్రస్తావించారు. అభిషేక్‌రెడ్డి ఒక వైద్యుడు, పైగా యువకుడు. ఆయన కూడా ఈ వాంగ్మూలం ఇచ్చిన కొన్నాళ్ల తర్వాత తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఈ ఏడాది జనవరి నెలలో చనిపోయారు. ఈ మరణంపై చాలా అనుమానాలున్నాయి.

**ఈసీ గంగిరెడ్డి, వైఎస్ భారతి తండ్రి :**
వైఎస్ భారతి తండ్రి, జగన్ సొంత మామైన ఈసీ గంగిరెడ్డి (73) 2020 అక్టోబరులో అనారోగ్యంతో మరణించారు. వివేకా హత్య గురించి ఆయనకు తెలుసనే సందేహాలు ఉన్నాయి. వివేకా మృతదేహానికి ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రి సిబ్బందే కట్లు కట్టి, బ్యాండేజీలు వేశారు. నిందితులు గంగిరెడ్డి సదరు ఆసుపత్రికి వెళ్లి చేతులు కడుక్కున్నారనే ఫిర్యాదులు కూడా న్నాయి. ఆయన 2020 అక్టోబరు 3న మరణించారు. ఆయన మృతి కూడా అనుమానాస్పదంగా ఉంది.

# చివరి దశకు కశ్మీర్ వ్యవహారం

కశ్మీర్ వ్యవహారం ఫైనల్ స్టేజ్‌కు చేరుకోబోతుందా..? పరిస్థితులు చూస్తుంటే.. అలాగే కనిపిస్తోంది.

త్వరలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో సహా కశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు భారత్ బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమయ్యింది.

పాక్ ఆక్యూపైడ్ కశ్మీర్ కేంద్రంగా భారత్‌ను ఇబ్బందిపెట్టడానికి అంతర్జాతీయ వేదికలను పాకిస్తాన్ ఎక్కువగా ఉపయోగిస్తోంది. కశ్మీర్ అంశాన్ని శాంతి చర్చలతో పరిష్కరించాలని పాక్ ప్రధాని ఇటీవల భారత్‌కు పిలుపునిచ్చారు. ఈ తరుణంలో.. అసలు భారత్ ఏమనుకుంటుందో అనే సందేహం పాక్ మెదణ్ని తొలిచేస్తున్నట్లుంది. తాజాగా, భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ లండన్‌లో ఓ కార్యక్రమానికి అటెండ్ అవ్వగా.. అక్కడ ఒక పాకిస్తాన్ జర్నలిస్టు.. మంత్రి జైశంకర్‌ని ఉద్దేశించి ప్రశ్న అడిగారు. అయితే, ఈ ప్రశ్నలో పాక్ జర్నలిస్ట్ విచిత్రమైన వాదన చేశారు. కశ్మీర్‌ను భారత్ చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తుందని అన్నారు. అందుకే, కశ్మీరీలు భారత్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక, "కశ్మీర్‌పై శాంతి ఒప్పందం కోసం అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సహాయం తీసుకుంటారా..? ప్రధాని మోడీ.. ట్రంప్‌కు మంచి స్నేహితుడే కాబట్టి, ఆ దిశాగా ఏదైనా ప్రయత్నాలు జరగొచ్చా..?" అంటూ పాకిస్తాన్ టోన్‌లో సదరు జర్నలిస్ట్ ఆసక్తికర ప్రశ్నను లేవనెత్తారు. అయితే, జర్నలిస్ట్ ఉద్దేశం అర్థమైన మంత్రి జైశంకర్ అంతే స్పష్టంగా ఆన్సర్ ఇచ్చారు. లండన్‌కు చెందిన థింక్ ట్యాంక్ 'చాథమ్ హౌస్'లో జరిగిన ఈ కార్యక్రమంలో.. కశ్మీర్ సమస్యకు పరిష్కారం ఏంటనే అంశంలో మంత్రి జైశంకర్ 'టిట్ ఫర్ ట్యాట్'లా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఇప్పటి వరకూ కాశ్మీర్ విషయంలో చాలా మంచి పనులే చేసిందని అన్నారు. అలాగే, కశ్మీర్‌లో ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. అందులో మొదటి అడుగు ఆర్టికల్ 370ని తొలగించడమనీ.. కాశ్మీర్‌లో వృద్ధి, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక న్యాయాన్ని పునరుద్ధరించడం రెండవ అడుగనీ.. భారీగా పెరిగిన ఓటింగ్‌తో ఇటీవల ఎన్నికలు నిర్వహించడం మూడవ అడుగని అన్నారు. ఇక, చట్టవిరుద్ధంగా పాకిస్తాన్ ఆక్రమించిన 'కాశ్మీర్‌లోని దొంగిలించిన భాగాన్ని' భారతదేశానికి తిరిగి ఇచ్చిన తర్వాత కాశ్మీర్ సమస్య "పరిష్కరించబడినట్లే" అని జైశంకర్ స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకోవడం మాత్రమే కశ్మీర్ అంశంలో పరిష్కరించాల్సిన ఏకైక సమస్య అని భారత్ పలు సందర్భాల్లో చెప్పింది. జమ్మూ కాశ్మీర్‌లోని దాదాపు 78 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకుందన్న మాటను పదే పదే చెబుతోంది. 1994 పార్లమెంటు తీర్మానం కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో భారత్ వైఖరి స్పష్టంగా తెలియజేశారు. "జమ్మూ కశ్మీర్, లడఖ్‌కు సంబంధించినంత వరకూ మొత్తం భూభాగం భారతదేశంలో అంతర్భాగంగా ఉండేవి, ఉన్నాయి, ఉంటాయి అని" పేర్కొన్నారు. అలాగే, "పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న అన్ని ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని" ఈ తీర్మానం పిలుపునిచ్చింది. మంత్రి జైశంకర్ లండన్‌లో తాజాగా చేసిన వ్యాఖ్యలకు పాకిస్తాన్ నుండి తీవ్రమైన స్పందన వచ్చింది. పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ మాట్లాడుతూ.. "మార్చి 5న భారత విదేశాంగ మంత్రి జమ్మూ కాశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలను పాకిస్తాన్ తిరస్కరిస్తుందని అన్నారు. భారతదేశం గత 77 సంవత్సరాలుగా జమ్మూ కాశ్మీర్‌ను ఆక్రమిస్తుందనీ.. భారత్ ఆక్రమించిన ఆ ప్రాంతంలోని పెద్ద భూభాగాలను ఖాళీ చేయాలని" డిమాండ్ చేశారు. కట్ చేస్తే ఫ్లాష్ బ్యాక్‌లో ఇటీవల.. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దీనికి విరుద్ధంగా శాంతి మంత్రం వల్లించారు. కశ్మీర్ అంశం సహా భారత్‌తో ఉన్న అన్ని సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ఐక్యరాజ్యసమితిలో చేసిన వాగ్దానాలను భారత్ నెరవేర్చి, చర్చలకు ముందుకు రావాలంటూ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి ప్రారంభంలో.. "కాశ్మీర్ సంఘీభావ దినోత్సవం" సందర్భంగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ యావత్తూ భారత భూభాగమని మంత్రి జైశంకర్ చెప్పడం కొత్తేమీ కాదు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశంలో భాగమని? ప్రతి భారతీయ రాజకీయ పార్టీ ఖూఐ భారతదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోడానికి కట్టుబడి ఉందని చెప్పారు. ఆ మధ్య, న్యూఢిల్లీలోని ఢిల్లీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో జరిగిన సంభాషణలో కూడా జైశంకర్ దీన్ని స్పష్టం చేశారు..పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న జమ్మూ కశ్మీర్ భాగాన్ని తిరిగి తీసుకుంటామంటే.. దాన్ని ఎవరు ఆపుతున్నారు? దాన్ని తిరిగి తీసుకోవద్దని కశ్మీర్ ప్రజలు ఎప్పుడైనా చెప్పారా?" అని ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించారు. కార్గిల్ యుద్ధంలో కూడా భారతదేశానికి పీఓకెను తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం వచ్చిందనీ.. కానీ, అలా చేయడంలో భారత్ ఎందుకు విఫలమైందని అబ్దుల్లా అడిగారు. ఇక, కేంద్రం పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకునే క్రమంలోనే.. ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న జమ్మూ-కశ్మీర్ భాగాన్ని కూడా తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఒమర్ అబ్దుల్లా కోరారు. ఇటీవల చైనాతో భారతదేశ సంబంధం కాస్త మెరుగుపడుతుందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. చైనా గురించి, మాట్లాడుతూ? టిబెట్‌లో కైలాస పర్వత తీర్థయాత్ర మార్గం ప్రారంభంతో సహా అక్టోబర్ 2024 నుండి జరిగిన కొన్ని పరిణామాలు చైనా-భారత్ సంబంధాలను మెరుగుపరుస్తున్నాయని అన్నారు. "ప్రపంచంలో రెండు బిలియన్లకు పైగా జనాభా కలిగిన ఏకైక దేశాలుగా చైనాతో మాకు చాలా, చాలా ప్రత్యేకమైన సంబంధం ఉందనీ.. రెండు దేశాల ఆసక్తులను గౌరవించే, సున్నితత్వాలను గుర్తించే, ఇద్దరికీ ఉపయోగకరంగా ఉండే సంబంధాన్ని భారత్ కోరుకుంటుంది" అని అన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్‌కు సరిహద్దు దేశాల వ్యవహారంలో ప్రతికూల పరిస్థితులే ఎదురయ్యాయి. మాల్దీవుల నుండి నేపాల్ వరకూ ఒక రకమైన సమస్య ఉంటే? శ్రీలంక, బంగ్లాదేశ్‌ల నుండీ మరో రకమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక, పాకిస్తాన్, చైనాలు సందు దొరికితే భారత్ భూభాగాన్ని ఆక్రమించుకోడానికి సరంజామాలు రెడీ చేసుకుంటూనే ఉన్నాయి. ఆర్థికంగా భారత్ పరుగులు పెడుతుంటే? రక్షణ రంగంలో అభివృద్ధి సాధిస్తుంటే? ఇంకోవైపు నుండీ? చైనా సహాయంతో పాకిస్తాన్ రెచ్చిపోతూనే ఉంది. చైనా నుండి భారీగా ఆయుధాలు కొనుగోలు చేస్తూ భారత్‌నే ఛాలెంజ్ చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ మాటలు చెప్పడాన్ని దాటి ఏదైనా చేయాలనే కామెంట్లు ఎప్పటి నుండో వినిపిస్తున్నాయి. మరి, భారత్ దీనికి పరిష్కారం ఎలా సాధిస్తుందో చూడాలి.

## ఆఫ్రికా ఐలాండ్ లో లలిత్ మోడీ

ముంబై, మార్చి 10, (న్యూస్ పల్స్) లలిత్ మోడీ విభిన్నమైన వ్యక్తి. వ్యాపార కిటుకులు తెలిసిన వ్యక్తి. పైగా క్రికెట్ కు కార్పొరేట్ రంగులు అద్దిన వ్యక్తి. అందువల్లే ఐపిఎల్ అనేది ఏర్పడింది. ఇంతలా అభివృద్ధి చెందింది. మంచి వెనుక చెడు ఉన్నట్టు.. ఐపీఎల్ ను మానస పుత్రిక లాగా అభివర్ణించుకున్న లలిత్ మోడీ.. ఆ తర్వాత దారి తప్పాడు. ఆర్థికంగా అవకతవకలకు పాల్పడ్డాడు. ఫలితంగా ఆర్థిక నేరగాడిగా ముద్రపడ్డాడు. చివరికి దేశం విడిచి వెళ్లిపోయాడు. ప్రస్తుతం విదేశాలలో తల దాచుకుంటున్నాడు. అతడిని ఇండియాకి తీసుకురావడానికి ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ.. విఫలమవుతూనే ఉన్నాయి.. లలిత్ మోడీ కొన్ని సంవత్సరాలుగా ఇంగ్లాండ్ లో ఉంటున్నాడు. ఆ మధ్య అతడు సుస్మితాసేన్ తో కలిసి ఉంటున్నట్టు ప్రచారం జరిగింది. దానికి సంబంధించిన ఫోటోలను కూడా లలిత్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశాడు. చాలా సంవత్సరాలుగా ఇంగ్లాండ్ లో ఉంటున్న లలిత్.. తనను ఎప్పుడైనా సరే భారత ప్రభుత్వం స్వదేశానికి తీసుకెళ్లి ఇబ్బంది పడుతుందని భావించి.. ఇంగ్లాండ్ నుంచి కూడా లలిత్ వెళ్లిపోయాడు. ఏకంగా "వనువాటు" అనే దేశం పౌరసత్వం తీసుకున్నాడు. వనువాటు అనేది 80 ద్వీపాల సమూహం. ఇది పసిఫిక్ మహాసముద్రంలో ఉంటుంది. ఇక్కడ ఆదాయపు పన్ను.. ఇతర టాక్స్ లు ఉండవు. ఈ ప్రాంతం క్రిప్టో కరెన్సీకి స్వర్గధామం గా ఉంది. 2024 లో హ్యాపీ ప్లానెట్ ఇండెక్స్ లో ఈ దేశం తొలి స్థానంలో ఉంది. మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న లలిత్.. స్వదేశంలో దర్యాప్తును తప్పించుకోవడానికి వను వాటు వెళ్లినట్టు తెలుస్తోంది.. లలిత్ మొదట్లో ఐపిఎల్ వ్యవహారాలను సక్రమంగానే నిర్వహించినప్పటికీ.. ఆ తర్వాత దారి తప్పాడు. ఆర్థికంగా అవకతవకలకు పాల్పడ్డాడు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి




ఆళ్లగడ్డ మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్టల సుధాకర్ అనే యువకుడు దుర్మరణం చెందారు. కడపకు చెందిన ముగ్గురు వ్యక్తులు మహానంది దర్శనం కోసం వెళ్లి తిరిగి కార్లో వస్తుండగా చింతకొమ్మదిన్నె సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు మోరీ ని ఢీకొనింది. ఈ ఘటనలో కారు డ్రైవ్ చేస్తున్న సుధాకర్ మరణించగా వెంకటేశ్వర్లు మనీష్ కుమార్, రాహుల్ అనే వ్యక్తులు గాయపడినట్లు సమాచారం తెలియగానే ఆలాగడ్డ డిఎస్పి ప్రమోద్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు గాయపడిన వారిని అసుపత్రికి తరలించినట్లు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

# బిగ్ బాస్ హోస్ట్ గా దేవరకొండ విజయ్



హైదరాబాద్, మార్చి 10,ప్రతీ ఏడాది సెప్టెంబర్ నెలలో మొదలయ్యే బిగ్ బాస్ సరికొత్త సీజన్ కోసం ప్రేక్షకులు ఎంత ఆతృతగా ఎదురు చూస్తుంటారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గత సీజన్ యావరేజ్ రేంజ్ రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. కంటెస్టెంట్స్ అందరూ అద్భుతంగా ఆడినప్పటికీ, అక్కినేని నాగార్జున సరిగా హోస్టింగ్ చేయకపోవడం వల్ల, ఈ సీజన్ పెద్ద రేంజ్ కి వెళ్లలేకపోయింది. ఈ సీజన్ కి నాగార్జున హోస్ట్ గా బోలెడంత నెగటివిటీ ని మూటగట్టుకున్నాడు. మొదటి సీజన్ కి జూనియర్ ఎన్టీఆర్, రెండవ సీజన్ కి నేచురల్ స్టార్ నాని వంటి వారు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఇక ఆ తర్వాత మూడవ సీజన్ నుండి, 8 వ సీజన్ వరకు నాగార్జునహోస్ట్ గా వ్యవహరించాడు. అన్ని సీజన్స్ కి ఆయన హోస్టింగ్ బాగానే ఉన్నింది కానీ, సీజన్ 8 కి మాత్రం ఆయన హోస్టింగ్ పెద్ద దెబ్బ కొట్టింది.గత సీజన్ ని చూసిన ప్రతీ ఒక్కరు, ఇక నాగార్జున పని అయిపోయింది, హోస్ట్ ని తదుపరి సీజన్ నుండి మార్చకపోతే, బిగ్ బాస్ పని కూడా అయిపోతుందని గట్టిగా విశ్లేషణలు వచ్చాయి. అందుకే నాగార్జున ని ఈ సీజన్ నుండి తప్పించబోతున్నట్టు లేటెస్ట్ గా వినిపిస్తున్న టాక్. ప్రముఖ యంగ్ హీరో విజయ్ దేవరకొండ దాదాపుగా ఖరారు అయ్యినట్టే అని అంటున్నారు. అయితే విజయ్ దేవరకొండ కొన్ని కండీషన్స్ ని పెట్టాడట. తాను ఏ కంటెస్టెంట్ పట్ల కూడా బయాస్ గా ఉండనని, స్క్రిప్ట్ ప్రకారం నేను వెళ్లానని, కేవలం ఎపిసోడ్ ని మాత్రమే అనుసరించి హోస్టింగ్ చేస్తానని తెగేసి చెప్పాడట. అందుకు బిగ్ బాస్ యాజమాన్యం కూడా ఒప్పుకున్నట్టు తెలుస్తుంది. ఎందుకంటే గత సీజన్స్ లో కొంతమంది కంటెస్టెంట్స్ కి బిగ్ బాస్ టీం కావాలని వెనకేసుకొని వస్తున్నట్టుగా అనిపించేది. అలాంటివి నా హోస్టింగ్ లో నడవదు అని విజయ్ దేవరకొండ చెప్పాడట.అదే విధంగా ఈ సీజన్ కి హోస్టింగ్ చేసేందుకు ఆయన 15 కోట్ల రూపాయిల రెమ్యూనరేషన్ ని డిమాండ్ చేసినట్టు లేటెస్ట్ గా వినిపిస్తున్న టాక్. ఇది బిగ్ బాస్ హిస్టరీ లోనే హైయెస్ట్ రెమ్యూనరేషన్ అట. అదే విధంగా కంటెస్టెంట్స్ విషయం లో కూడా ఈసారి జాగ్రత్తలు చాలా గట్టిగా తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రేక్షకులకు బాగా ముఖ పరిచయం ఉన్నవాళ్ళని తీసుకొస్తున్నారట. చూడాలి మరి ఈ సీజన్ ఎలా ఉండబోతుంది అనేది.

# ప్రయాగ్ రాజ్ లో 600 టన్నుల వ్యర్థాలు

లక్నో, మార్చి 10, (న్యూస్ పల్స్) ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా జరిగిన కుంభమేళాకు..దేశం నలుమూలల నుంచి భక్తుల తరలివచ్చారు. సాధారణ భక్తుల నుంచి వీవీఐపీల వరకూ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేసి పులకించిపోయారు. 45రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో..66 కోట్ల మందికి పైగా పాల్గొన్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్‌లోని నదీతీరంగా భారీగా వ్యర్థాలు పోగుబడ్డాయి. ఇప్పుడు వీటిని తొలగించే ప్రయత్నాలను ముమ్మరంగా చేపట్టింది..యోగి సర్కారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన క్లీన్‌నెస్‌డ్రైవ్‌లో వేలమంది పారిశుద్ధ్య కార్మికులు, గంగా సేవా దూతలు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరంతా సంగం ఘాట్లు, మేళా గ్రౌండ్ రోడ్లు, పర్మనెంట్, టెంపరరీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్లను శుభ్రం చేస్తున్నారు. అలాగే.. తాత్కాలిక పైప్ లైన్లు, స్ట్రీట్ లైట్లు, టెంట్లు, పెవిలియన్లను తొలగిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక జరిగిన త్రివేణి సంగమ ప్రాంతంలో..నదిలో తేలుతున్న 600 టన్నుల వ్యర్థాలను సేకరించారు..పారిశుద్ధ్య సిబ్బంది. ఈ వ్యర్థాలను రీసైక్లింగ్ చేస్తోంది..ప్రభుత్వం. తద్వారా పర్యావరణానికి హాని కలగని విధంగా వాటిని నిర్మూలిస్తోంది. రెండున్నర కిలోమీటర్ల మేర జరుగుతున్న కుంభమేళా క్లీనింగ్ డ్రైవ్‌లో.. 83 భారీ డ్రెడ్జింగ్ యంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఇప్పటికే ఆరు లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా ఇసుక, వ్యర్థాలను తొలగించారు. దాంతో ఇప్పటికే నదీ ప్రవాహం మెరుగుపడింది.కుంభమేళా ప్రాంతంలో వెయ్యి టెన్నిస్ కోర్టులకు సమానమైన ప్రాంతాన్ని ఇప్పటికే శుభ్రం చేశారు..పారిశుద్ధ్య సిబ్బంది. అలాగే మహా కుంభమేళా కోసం ఏర్పాటు చేసిన లక్షన్నర తాత్కాలిక మరుగుదొడ్లను కూడా స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను క్రమపద్ధతిలో ప్రాసెస్ చేసి నైనిలోని బస్వర్ ప్లాంట్‌కు తరలిస్తున్నారు. మరోవైపు కుంభమేళాలో 15 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు నిర్వహించిన్ క్లీన్‌డ్రైవ్..ఇప్పటికే రికార్డు సృష్టించింది.

# టెన్త్ పరీక్షలకు అంతా సిద్ధం

హైదరాబాద్, మార్చి 10, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ పరీక్షకు సంబంధించిన పదో తరగతి హాల్ టికెట్లు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వాటిని డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు ఎ కృష్ణా రావు సూచించారు. అలాగే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నుంచి కూడా విద్యార్థులు హాల్ టికెట్లను పొందొచ్చని పేర్కొన్నారు. ఒక వేళ ఏదైనా కారణాలతో పాఠశాలల యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలు రాయవచ్చని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.కాగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 11,544 పాఠశాలలు ఉండగా.. వీటిల్లో దాదాపు 4.97 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. మొత్తం 2,500 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాలలకు సమీపంలోనే పరీక్ష కేంద్రాలుంటాయని, కంగారు పడాల్సిన అవసరం లేదని కృష్ణారావు చెప్పారు. కాగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే.

# అండర్ గ్రౌండ్ టన్నెల్ సాధ్యమా

**మహబూబ్ నగర్‌ప్రజాబలం ప్రతినిధి: మార్చి 10,** కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. రోడ్లు ఉంటే అభివృద్ధి జరుగుతుందన్న ఉద్దేశంతో రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు వెచ్చిస్తోంది. ఇప్పటికే వేల కిలోమీటర్ల నిర్మాణం జరిగింది. తాజాగా తెలంగాణలో భూగర్భ మార్గం నిర్మాణంపై దృష్టి పెట్టింది.నుంచి శ్రీశైలం వరకు ప్రస్తుతం ఉన్న రహదారి సుమారు 213 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ మార్గంలో ప్రయాణ సమయం సాధారణంగా 5 నుంచి 6 గంటలు పడుతుంది. ఈ రహదారి నల్లమల్ల అడవులు, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గుండా వెళుతుంది, ఇక్కడ రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు నిషేధించబడతాయి. ఈ పరిమితులు, రహదారి పరిస్థితులు. భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఈ మార్గాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.మార్గంలో ఒక భూగర్భ మార్గం నిర్మించే ఆలోచన గురించి చర్చలు జరుగుతున్నాయి. ఈ ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. అయితే, ఈ ఆలోచన వెనుక ఉన్న కొన్ని సాధ్యమైన కారణాలు ఇలా ఉన్నాయి.: భూగర్భ మార్గం ద్వారా దూరం మరియు సమయం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత 5?6 గంటల ప్రయాణం 3?4 గంటలకు తగ్గే అవకాశం ఉంది.నల్లమల్ల అడవుల్లో వన్యప్రాణులు, రాత్రి పూట రాకపోకల నిషేధం వంటి సమస్యలను నివారించవచ్చు.పర్యాటకం, కనెక్టివిటీ: శ్రీశైలం ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో, ఈ మార్గం ద్వారా పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.: అడవుల గుండా రహదారులు విస్తరించడం కంటే భూగర్భ మార్గం పర్యావరణానికి తక్కువ హాని కలిగించవచ్చు.

భూగర్భ మార్గంతోపాటు, హైదరాబాద్?శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి. ఈ ఎలివేటెడ్ కారిడార్ 62 కిలోమీటర్ల పొడవుంటుందని, దీని నిర్మాణ వ్యయం సుమారు రూ. 7,700 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ ప్రాజెక్ట్‌లో ఒక ఐకానిక్ బ్రిడ్జ్ కూడా భాగంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ రెండు ప్రతిపాదనలు (భూగర్భ మార్గం మరియు ఎలివేటెడ్ కారిడార్) ఒకదానికొకటి పూరకంగా లేదా ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతున్నాయా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు.భూగర్భ మార్గం నిర్మాణం అనేది సాంకేతికంగా సవాలుతో కూడుకున్నది. నల్లమల్ల కొండలు, భౌగోళిక పరిస్థితులు దీన్ని సంక్లిష్టంగా మార్చవచ్చు.ఎలివేటెడ్ కారిడార్‌కే రూ. 7,700 కోట్లు అంచనా వేస్తుంటే, భూగర్భ మార్గం ఖర్చు ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇటువంటి పెద్ద ప్రాజెక్టులకు సంవత్సరాల సమయం, పర్యావరణ అనుమతులు, భూసేకరణ వంటివి అవసరం.హైదరాబాద్ నుంచి శ్రీశైలం వరకు భూగర్భ మార్గం ఒక సాహసోపేతమైన ఆలోచనగా ఉన్నప్పటికీ, ఇది ఇంకా ప్రణాళిక దశలోనే ఉంది. ప్రస్తుతానికి, ఈ మార్గంలో ప్రయాణం కోసం జాతీయ రహదారి 765 రహదారి మాత్రమే అందుబాటులో ఉంది.

## బీసీ హాస్టళ్లకు మహర్ధశ

**ఖమ్మంప్రజాబలం ప్రతినిధి: మార్చి 10,** ఖమ్మం జిల్లాలో బీసీ విద్యార్థులకు మహర్దశ పట్టనుంది. శిథిలావస్థలో ఉన్న బిసి వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో నూతన భవనాల మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఖమ్మంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలను మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో భవనానికి రూ. 3 కోట్ల చొప్పున మొత్తం మూడు భవనాలకు రూ. 9 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.ఒక్కో భవనాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించనున్నారు. ఖమ్మం నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ఎనలేనిది. హాస్టల్స్ శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు విద్యార్థుల అవస్థలను గమనించిన మంత్రి నూతన భవనాలకు ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు ఖమ్మం నియోజకవర్గంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. తొమ్మిది కోట్ల వ్యయంతో ఈ మూడు భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రఘునాథపాలెం మండలం వి. వెంకటాయ పాలెంలో బిసి బాయ్స్ హాస్టల్స్, ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ లో గల బీసీ బాయ్స్ హాస్టల్-1, ఖమ్మం నగరంలోని జహీర్ పురాలోని బీసీ బాయ్స్ హాస్టల్-2 కు నూతన భవనాలు మంజూరయ్యాయి. ఈ మూడు

# ప్రశ్నర్థకంగా మారిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు

నాగర్ కర్నూలు దక్షిణ తెలంగాణాలో పాలమూరు, నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు త్రాగునీరు అందించే బహుళార్థ సాధక ప్రాజెక్ట్ ఎస్ ఎల్ బి సి (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం) భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారింది. పద్దెనిమిది రోజుల క్రితం టన్నెల్ కూలిన ప్రమాద ఘటనలో ఒక మృతదేహం వెలికి తీయగా మరో ఏడుగురి ఆచూకీ ఇప్పటికి లభించలేదు. కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు సంయుక్తంగా అత్యాధునిక సాంకేతికత వినియోగించి రెస్క్యూ చర్యలు చేపట్టినప్పటికి ఆశించిన ఫలితం రావడం లేదు.ఈ దుర్గటన పై ప్రజలు, ప్రతి పక్షాలనుండి భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నాగర్కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ూఒఃఅ) టన్నెల్లో ఇటీవల జరిగిన ప్రమాదం రాష్ట్రాన్ని తీవ్రగ్భ్రాంతికి గురి చేసింది. ఫిబ్రవరి 22, 2025న ఉదయం 8:30 గంటల సమయంలో టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు.ఈ ఘటనపై ప్రభుత్వం, విపత్తు స్పందన బలగాలు, సైన్యం, సింగరేణి సంస్థలు తక్షణ చర్యలు చేపట్టాయి. సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ప్రజలు, రాజకీయ నాయకులు ఈ ఘటనపై తమ స్పందనను భిన్నంగా వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలను ప్రారంభించింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రోడ్లు భవనాలు శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుండి ఎన్డీఆర్ఎఫ్, నేవీ, జి పి ఆర్, సింగరేణి,స్పెషల్ డాగ్ స్కాడ్ ఇతర సాంకేతిక బృందాలను కేంద్రమంత్రి ఆదేశాలతో రప్పించారు.నిరంతర రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నప్పటికి టన్నెల్ లో కురుకుపోయిన మట్టి, బురద, నీటి ఉట ల కారణంగా సహాయక చర్యలకు అడ్డంకి గా మారింది.

విపక్షాల స్పందన:

ప్రతిపక్ష పార్టీలు ఈ ఘటనపై ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. భారత రాష్ట్ర సమితి (ఃఖీూ) నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని, ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఈ ఘటనపై తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల కుటుంబాలు వారి కుటుంబ సభ్యులను సురక్షితంగా తిరిగి తీసుకు వచ్చేందుకు ప్రార్థనలు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రజలు సహాయక చర్యలను వేగవంతం చేయాలని,ప్రమాదానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇప్పుడున్న పరిస్థితి

ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ఘటన లో ప్రస్తుతం సహాయక చర్యలు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.టన్నెల్లో మట్టి, బురద, నీరు భారీగా చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు ప్రత్యేక వ్యూహాలతో పనిచేస్తున్నాయి. టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా డామేజ్ అయ్యింది, ఇది సహాయక చర్యలను మరింత క్లిష్టతరం చేసింది.ఈ ప్రమాదం కారణంగా ప్రాజెక్ట్కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది.ప్రాజెక్ట్ భవిష్యత్తు పై నీలి నీడలు కమ్ముకున్నాయి.

టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు వివిధ రాష్ట్రాలకు చెందినవారు. ప్రభుత్వం వారి సురక్షిత రక్షణకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే జిపియర్, డాగ్ స్కాడ్, ర్యాట్ మాన్ హోలర్స్, సింగరేణి, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సహాయంతో ఒక మృత దేహాన్ని వెలికి తీశారు. మిగిలిన వారి ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ తెగిపోవడం,నీరు, మట్టి, బురద చేరడం సహాయక చర్యలకు ప్రధాన ఆటంకాలుగా నిలిచాయి.ఈ ప్రమాదం రాష్ట్రంలోని ప్రాజెక్ట్ ల భద్రతా ప్రమాణాలపై చర్చను రేకెత్తించింది. ప్రభుత్వం, రెస్క్యూ బృందాలు, సైన్యం, సింగరేణి సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. కానీ ఆశించిన ఫలితం మాత్రం దక్కలేదు.

# ధర్నా చౌక్ వద్ద భారీగా పోలీసుల మోహరింపు



విజయవాడ రాష్ట్రంలోని అంగన్వాడీ కార్య కర్తలు ఛలో విజయవాడ పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం గాంధీనగర్ ధర్నా చౌక్ వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10వేల మంది అంగన్వాడీలు రానున్న నేపథ్యంలో.. సత్యనారాయణపురం సీఐ లక్ష్మీనారాయణ ఏర్పాట్లను పరిశీలించారు

# నెలా నెలా చెల్లిస్తాం

హైదరాబాద్, మార్చి 10, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ప్రజలకు మాత్రమే కాదు.. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అనేక వరాలు ప్రకటించింది. అధికారంలోకి వచ్చి ఈ ఏడాది దాటిపోయినప్పటికీ హామీల గురించి ప్రభుత్వం పెద్దగా దృష్టి సారించినట్టు కనిపించలేదు. ప్రతినెల ఒకటో తారీకు ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నప్పటికీ? మిగతా వాటి విషయంలో మాత్రం ప్రభుత్వం ఆ తరహాలో ఉదారత చూపించలేదు.ప్రతినెల ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు.. అంతకుముందు ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రభుత్వపరంగా రావాల్సిన బెనిఫిట్స్ పెండింగ్లో ఉన్నాయి. దాదాపు ఇవి ఎనిమిది వేల కోట్ల వరకు ఉంటాయని తెలుస్తోంది. తమకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇక ఉద్యోగులు తమకు రావాల్సిన బిల్లుల మంజూరు చేయాలని సంబంధిత ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ క్రమంలో ట్రెజరీ ల మీద ప్రభుత్వం అనధికారిక ఆంక్షలు విధించడంతో బిల్లులు మంజూరు చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు.. విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వంపై నిరసన స్వరం వినిపించడం మొదలుపెట్టారు. విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఈ విషయాన్ని భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీ ప్రముఖంగా ప్రస్తావిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. దీంతో కీలక నిర్ణయం తీసుకుంది.పెండింగ్ బిల్లులు.. బకాయిల గురించి రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఉద్యోగుల జేఏసీ ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ముందు ఏకరవు పెట్టింది. ఈ సందర్భంగా వాళ్ల సమస్యలను భట్టి సావధానంగా విన్నారు. '' పెండింగ్ బిల్లులు అలాగే ఉన్నాయి. పదవి విరమణ చేసిన ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. మిగతా బిల్లులు కోసం ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఉదారత చూపించాలి. బిల్లులు మంజూరు కాకపోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని" ఉద్యోగుల జేఏసీ నాయకులు భట్టి విక్రమార్క ఎదుట వాపోయారు. వారు చెప్పిన విషయాలను విన్న భట్టి విక్రమార్క.. గుడ్ న్యూస్ చెప్పారు. '' మాది స్నేహపూర్వక ప్రభుత్వం. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు మాకు తెలుసు. ఎన్నికల ముందు మేము ఇచ్చిన హామీలు గుర్తుకే ఉన్నాయి. వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాస్త ఇబ్బందికరంగా ఉంది. ఆయనప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో రాజీపడేది లేదు. వచ్చే ఏప్రిల్ నుంచి ప్రతినెల 500 నుంచి 600 కోట్ల చొప్పున ఉద్యోగులకు సంబంధించిన 8,000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తాం. ఇకపై కొత్త బకాయిలు లేకుండా చూస్తాం. ఉద్యోగులు బకాయిల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఆర్థికేతర విషయాలను సబ్ కమిటీలో చర్చించి పరిష్కరిస్తాం. ఉద్యోగుల సంబంధించిన ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తాం. ఉద్యోగుల నియామక ప్రక్రియలలో ఎటువంటి ఆలస్యం లేకుండా చూస్తాం. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తామని" భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దీంతో ఉద్యోగుల జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కొంతకాలంగా ప్రభుత్వంపై ఉద్యోగులు ఆగ్రహంగా ఉన్న నేపథ్యంలో.. భట్టి విక్రమార్క చేసిన ప్రకటన వారిలో సంతోషాన్ని నింపుతోంది

## 12 నుంచి బడ్జెట్ సమావేశాలు మొదలు

**హైదరాబాద్,ప్రజాబలం ప్రతినిధి: మార్చి 10** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈనెల 11న మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరగనున్న సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాలేదు. గత బడ్జెట్ ప్రవేశ పెట్టిన రోజు అసెంబ్లీకి హాజరై ఆ తర్వాత మళ్లీ అడుగుపెట్టలేదు. ఈ నెల 12 నుంచి జరగనున్న బడ్జెట్ సమావేశాలకు మాత్రం హాజరుకావాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ నేతలకు తెలియజేసినట్లు సమాచారం. పార్టీ శాసనసభ పక్ష సమావేశాన్ని హైదరాబాద్లో నిర్వహించనున్నట్లు ప్రకటన రావడంతో కేసీఆర్ అసెంబ్లీకి రావడం ఖాయమైనట్లేనని తెలుస్తోంది. ఒకవేళ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోతే ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లోనే శాసనసభా పక్ష సమావేశం జరిగేదని పార్టీ నేతలు చెబుతున్నారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకే కేసీఆర్ హైదరాబాద్ వస్తున్నారని.. అందుకే ఇక్కడే పార్టీ ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతారని చర్చ సాగుతోంది. 12వ తేదీ నుంచి మొదల్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27 వరకు జరిగే అవకాశం ఉంది. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరుసటి రోజు రెండు సభల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం తెలుపుతారు. కానీ, బడ్జెట్ ఏ రోజు ప్రవేశ పెడుతారు, పద్దులపై ఎన్ని రోజులు చర్చిస్తారు అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో జలమండలి

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: మార్చి 10,** వేసవి ఆరంభంలోనే జలమండలి పరిధిలో వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ పెరుగుతోంది. గతేడాది జనవరి, ఫిబ్రవరిలో కలిపి 1,94,747 వాటర్ ట్యాంకర్లను బుక్ చేయగా.. ఈ ఏడాది జనవరిలో 1,19,752, ఫిబ్రవరిలో ఇప్పటికే దాదాపు 1.50 లక్షల ట్యాంకర్లను డెలివరీ చేసినట్లు జలమండలి అధికారిక లెక్కలు చెబుతున్నా యి. నగరంలోని చాలా చోట్ల భూగర్భజలా లు పడిపోవడం, నివాసాల్లోని బోర్లు ఎండిపోవడంతో ట్యాంకర్ల బుకింగ్స్ పెరుగుతు న్నాయి. డెలివరీలు కూడా అదే స్థాయిలో పెరుగుతుండటం గమనార్హం. జలమండలి డెలివరీ చేస్తున్న వాటర్ ట్యాంకర్ల గణాంకాలను పరిశీలిస్తే గతేడాది కంటే ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 40శాతం పెరిగింది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ట్యాంకర్లకు మరింత ఎక్కువ డిమాండ్ వచ్చే పరిస్థితులున్నాయి. నగరంలో ఏటా వాటర్ ట్యాంకర్లకు డి మాండ్ పెరుగుతోంది. 2022లో 32శాతం, 2023లో 19శాతం, 2024లో 31శాతం, ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరి నాటికే 37 శాతం డిమాండ్ పెరిగింది. వినియోగదారు ల నుంచి వస్తున్న డిమాండ్‌కు తగ్గట్లుగా ట్యాంకర్‌ను బుక్ చేసిన 24 గంటల్లోనే డెలివరీ చేస్తున్నారు. వాటర్ ట్యాంకర్లకు కొన్ని ప్రాంతాల్లోనే ఎక్కువగా డిమాండ్ ఉండటం గమనార్హం. జలమండలి పరిధిలోని మణికొండ, దుర్గంచెరువు, కూకట్‌పల్లి, ఎస్ఆర్‌నగర్, నిజాంపేట్, హిఫీజ్‌పేట్, ఆసిఫ్‌నగర్, అల్వాల్, రాజేంద్రనగర్, జూబ్లీహి ల్స్, బంజారాహిల్స్, గచ్చిబౌళి, మాదాపూర్, అమీర్ పేట్, తదితర ప్రాంతాల్లో ఎక్కువగా బుకిం గ్స్, డెలివరీలు జరుగుతున్నాయి. కాగా జలమండలి సరఫరా చేసే వాటర్ ట్యాంకర్ల కోసం 24 గంటలు వేచి ఉండాలా అనే ఉద్దేశంతో కొన్ని ప్రాంతాల్లో పలువురు వినియో గదారులు, కమర్షియల్ కాంప్లెక్స్, అపార్ట్‌మెంట్‌ల నిర్వాహకులు ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకుంటున్నారు. వాటర్ ట్యాంకర్ల బుకింగ్స్ పెరుగుతున్నందున జలమండలి అధికారులు ముం దస్తు చర్యలు చేపడుతున్నారు. జలమండలి పరిధిలో గతేడాదిలో 69 ఫిల్లింగ్ స్టేషన్లు, 93 ఫిల్లింగ్ పాయింట్లు, 577 వాటర్ ట్యాంకర్లు ఉండగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 79 ఫిల్లింగ్ స్టేషన్లు, 123 ఫిల్లింగ్ పాయింట్లు, 907 వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచారు. ఫిల్లింగ్ పాయింట్ల వద్ద ఒక్కో వాటర్ ట్యాంకర్ నిండేందుకు దాదాపు 8- నిమిషాల సమయం పడుతున్నట్లు గుర్తించి, ఫిల్లింగ్ సమయాన్ని 5 నిమిషాలకు తగ్గించారు. తద్వారా ఎక్కువ ట్రిప్పులను సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నారు

# ఫ్రాడ్ అంటూనే ఫ్రాడ్ లో ముంచేస్తున్నారు...

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: మార్చి 10,** హైదరాబాద్‌లో మరో అతిపెద్ద స్కాం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే మార్కెట్‌లో పెద్ద పెద్ద కుంభకోణాలు వెలుగులోకి వస్తుండగా.. ఇప్పుడు మరో కొత్త స్కాం బయటపడింది. అందులోనూ పూటకో సైబర్ మోసం వెలుగులోకి వస్తూ.. జనాలను గజగజా వణికిస్తున్నాయి. అమాయకులను బురిడీ కొట్టిస్తూ ఖాతాలు ఖాళీ చేస్తున్న సైబర్ నేరగాళ్లను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంత ప్రయత్నిస్తున్నా.. కొత్త కొత్త రూపాల్లో దోపిడీలకు పాల్పడుతూ సవాళ్లు విసురుతూనే ఉన్నారు. మోసం జరుగుతుంది అని తెలుసుకునేలోపే.. జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోతుండటంతో.. లబోదిబోమంటూ గుండెలు బాదుకోవటమే బాధితుల వంతవుతోంది. ఈ నేపథ్యంలో.. నగరంలో కొత్త స్కాం వెలుగులోకి వచ్చింది.అమెరికాకు చెందిన 'పే పాల్' యాప్ వినియోగిస్తున్న కస్టమర్ల డేటాను చోరీ చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. విదేశాల్లో ఉంటున్న కస్టమర్లే టార్గెట్‌గా ఈ కుంభకోణానికి తెరతీసినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో పాటు.. హ్యాక్ అయిన బ్యాంకు ఖాతాలను సరిచేస్తామంటూ కస్టమర్లను నమ్మించి.. బ్యాంకు అకౌంట్, డెబిట్, క్రెడిక్ కార్డుల వివరాలు సేకరించి ఖాతాల్లో నగదు కాజేస్తున్నట్టు గుర్తించారు. ఈ కాల్ సెంటర్ మీద.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సోదాలు చేసి సుమారు 63 మందిని అదుపులోకి తీసుకుంది. అలాగే, భారీగా కంప్యూటర్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుంది.

హైటెక్ సిటీలోని పత్రికా నగర్ వేదికగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా ఆగడాల గురించి.. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వెల్లడించారు. ఈ స్కాంలో భాగంగా ఇప్పటివరకు 63 మంది సైబర్ నేరగాళ్లను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. నిందితుల్లో ఎక్కువ మంది ఈశాన్య దేశాలకు చెందిన వాళ్లే ఉన్నారని తెలిపారు. అమెరికాకి చెందిన పే పాల్ అనే యాప్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని.. అధునాతన సాఫ్ట్ వేర్లు (ఐబీమ్, ఎక్స్ లైట్) ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్టు వివరించారు.విదేశాల్లో ఉన్న కస్టమర్లనే లక్ష్యంగా చేసుకుని ఫిషింగ్ మెయిల్స్ పంపుతున్నారని... ఫ్రాడ్ ప్రివెన్షన్ టీమ్ అని చెప్పుకుంటూ కాల్స్ చేస్తున్నారని అధికారులు తెలిపారు.

63 మంది నిందితుల్లో 22 మంది అమ్మాయిలు ఉన్నట్టు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇచ్చి వీళ్లను రిక్రూట్ చేసుకున్నారని చెప్పుకొచ్చారు. కాల్ సెంటర్‌లో ఉద్యోగాల పేరుతో వీరిని నియమించుకున్నట్టు తెలిపారు. ఎలా సైబర్ నేరాలకు పాల్పడాలో కూడా శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఒక్కొకరికి రూ. 30 వేల జీతం కూడా ఇచ్చారని అధికారులు వివరించారు. ఎక్సిటో సొల్యూషన్స్ ఎండీ చందా మనస్వినిని కూడా అరెస్ట్ చేసినట్టు అధికారులు ప్రకటించారు. నెట్‌వర్క్‌ను ఆపరేట్ చేస్తున్న జాదు భాయ్, రాహుల్ అలియాస్ ప్రతిక్‌ను కూడా అదుపులోకి తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నిందితుల నుంచి 52 మొబైల్ ఫోన్స్, 63 ల్యాప్ టాప్స్, 27 ఐడీ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు.

# వరంగల్ లో గోల్డ్ లోన్ ఏటీఎం

**వరంగల్‌ప్రజాబలం ప్రతినిధి: మార్చి 10,**అర్జెంటుగా డబ్బులు అవసరం పడితే చాలా మంది బ్యాంకులో గోల్డ్ లోన్ తీసుకుంటుంటారు. బ్యాంకుకు వెళ్లి తమ వద్ద ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకుంటుంటారు. అయితే ఇది కొంచెం టైం టేకెన్ ప్రాసెస్. ముందుగా బ్యాంకుకు వెళితే.. అక్కడున్న గోల్డ్ అప్రైజర్ మన బంగారాన్ని తనిఖీ చేస్తాడు. ఎన్ని క్యారెట్లు.. ఎంత బరువుంది.. ఆ రోజు ధర ఎంతో లెక్కగట్టి బ్యాంకు అధికారులకు చెబుతారు. అప్రైజర్ ఇచ్చే రిపోర్టు ఆధారంగానే బ్యాంకులు గోల్డ్ లోన్ మంజూరు చేస్తాయి. ఆ తర్వాత బ్యాంకు అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయి. ఈ ప్రాసెస్ జరగటానికి కొన్ని సార్లు రోజు మె?త్తం పట్టే ఛాన్సు ఉంటుంది.ఇక నుంచి ఆ టెన్షన్ అక్కర్లేదు. నిమిషాల వ్యవధిలోనే బంగారంపై గోల్డ్ లోన్ పొందొచ్చు. ఈ మేరకు గోల్డ్‌లోన్ ఏటీఎంలు అందుబాటులోకి వచ్చాయి. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో ఈ గోల్డ్ లోన్ ఏటీఎం ప్రారంభించారు. దేశంలోనే తొలిసారి ప్రయోగాత్మకంగా వరంగల్‌లో గోల్డ్ లోన్ ఏటీఎం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో ఎంవీరావు తెలిపారు. ఈ గోల్డ్ లోన్ ఏటీఎం ద్వారా చాలా సులభంగా లోన్ తీసుకోవచ్చునని చెప్పారు. ఈ యంత్రం వల్ల బ్యాంకు సిబ్బందికి, అలాగే ఖాతాదారుడికి సమయం ఆదా అవుతుందని అన్నారు. వరంగల్ నగరంలో విజయవంతమైతే దేశంలోని మిగతా ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

ఎలా పని చేస్తుందంటే..?

కొత్తగా ప్రారంభించిన గోల్డ్‌లోన్ ఏటీఎం ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్) సాంకేతికతతో రూపొందించారు.

కేవలం 10 నుంచి 12 నిమిషాల్లోనే ఆధార్ కార్డు, మొబైల్ నంబరు ఆధారంగా ఏటీఎం సాయంతో గోల్డ్‌లోన్ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.

లోన్ కావాలనుకునేవారు బ్యాంకు అకౌంట్ వివరాలు, ఆధార్ కార్డు నెంబర్, మె?బైల్ నెంబర్ ఏటీఎం మిషన్ అడిగే ఆప్షన్‌లో ఎంటర్ చేయాల్సి ఉంటుంది.ఆ తర్వాత బంగారు ఆభరణాలు మిషన్‌లోని బాక్సులో వేయాలి.

ఏఐ టెక్నాలజీ ద్వారా బంగారం నాణ్యత, బరువును, ఆరోజు ఉన్న మార్కెట్ ధరను లెక్క కడుతుంది. దాని ప్రకారమే చెల్లింపులు ఉంటాయి.

పై ప్రక్రియ పూర్తయిన తర్వాత గోల్డ్‌లోన్ ఏటీఎం ద్వారా 10 శాతం డబ్బులు వెంటనే తీసుకోవచ్చు.

మిగతా నగదును ఖాతాదారుడి అకౌంట్‌లో జమ అవుతాయి.

ప్రస్తుతం సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారలకు మాత్రమే

# ఇక రాహుల్ మార్క్ కాంగ్రెస్

**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి:మార్చి 10,** కాంగ్రెస్ పార్టీ అంటే అంతర్గత ప్రజాస్వామ్యానికి పెట్టింది పేరు. నాయకులు ఎవరికి వారు తమ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుంటారు. స్వేచ్ఛ ఉంది కదా అని తమకు అనుగుణంగా మలుచుకుంటూ పార్టీ లైన్ దాటుతుండే వారు. ఈ స్వేచ్ఛతో పార్టీ కి వచ్చే తిప్పలు అన్ని ఇన్ని కావు.. ఆ క్రమంలో ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి మంచిని మైక్ లో చెప్పండి. మహా సముద్రం లాంటి పార్టీ.. ఏ రాజకీయ పార్టీలో లేని స్వేచ్ఛ కాంగ్రెస్ పార్టీ లో ఉంటుంది. సొంత పార్టీ నేతల్నే స్థాయీ బేధం లేకుండా టార్గెట్ చేస్తుంటారు నాయకులు.. మరే పార్టీలో అలా ఉండదు.. తమ పార్టీలో ఉన్న అంతర్గత ప్రజాస్వామ్యం గురించి ఆ పార్టీ నాయకులు కూడా గొప్పగా చెప్పుకుంటారు. అయితే నాయకులకు అంత స్వేచ్ఛ వల్ల అనేకసార్లు మిస్ ఫైర్ అయిన సందర్భాలు ఉన్నాయి. అందుకే ఆ పరిస్థితికి బ్రేక్ వేసేందుకు రెడీ అయ్యారంట తెలంగాణ నూతన ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్. అందులో భాగంగా రాగానే తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటుతో తన మార్క్ చూపించారనే చర్చ జరుగుతోంది. మార్క్ చూపించడమే కాదు అది కంటిన్యూ అవుతుందనే సంకేతాలు కూడా ఇస్తున్నారంట.పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడినా, పార్టీ ఇంటర్నల్ విషయాలు బయట మాట్లాడినా చర్యలు తప్పవనే ఇండికేషన్ ఇవ్వకనే ఇచ్చారు నటరాజన్.. పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని కులగణ సర్వే చేసింది. ఈ సర్వేని ఉద్దేశించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తప్పుపడుతూ.. తన సొంత యూట్యూబ్ ఛానల్‌లో ఆ సర్వే నివేదికను తగల పెడుతూ అసభ్యకరంగా మాట్లాడారు. దాంతో ఆయనకు పార్టీ షోకాజ్ నోటీసు లు ఇచ్చింది. దానికి మల్లన్న వివరణ ఇవ్వలేదు. దాంతో పార్టీ చాలా రోజులు తీన్మార్ మల్లన్న పై వేటు వేయడానికి ఆలోచించింది. అయితే మీనాక్షి నటరాజన్ వచ్చిన వెంటనే ఈ ఇష్యూపై రియాక్ట్ అయి.. తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో కాంగ్రెస్‌లో అ ం త ర ం గ త ర



ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తూ ఇష్టానుసారం వ్యవహరించే నేతలు ఒక్కసారిగా అలెర్ట్ అవుతున్నారంట.మరోవైపు పార్టీ సీనియర్ నేత వీహెచ్ సైతం తన నివాసం లో రాజకీయ పార్టీలకు అతీతంగా మున్నూరు కాపు సామజికవర్గానికి చెందిన నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో అఖిలపక్ష కమిటీ వేయడంతో పాటు మున్నూరు కాపులకు కాంగ్రెస్‌లో ప్రాధాన్యత తగ్గిందని కామెంట్లు చేశారు. అలాగే కులగణనపై మీటింగులో పాల్గొన్న ప్రతిపక్ష నేతలు నెగిటివ్‌గా మాట్లాడారు. తమ బలం చూపించుకోడానికి పార్టీ కతీతంగా ఒక సభ పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారుబీఆర్ఎస్, బీజేపీ మున్నూరు కాపు నేతలు కూడా పాల్గొన్న ఈ మీటింగులో ఆ వర్గానికి మంత్రి వర్గంలో చోటు దక్కక పోవడంపై విమర్శలు గుప్పించారు. కులగణనలో మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తక్కువగా పేర్కొన్నారని ఎత్తి చూపించారు. ఆ మీటింగ్ వ్యవహారం తెలుసుకున్న మీనాక్షి నటరాజన్ వీహెచ్‌తో పాటు అందులో పాల్గొన్న కాంగ్రెస్ నేతలపై సీరియస్ అయ్యారంట. పార్టీలో సీనియర్ నాయకులు అలా ఇంట్లో అన్ని పార్టీ ల నేతలతో సమావేశమై.. కులగణలపై , కాంగ్రెస్ పార్టీ లో మున్నూరు కాపులకు ప్రాధాన్యత గురించి చర్చించడం ఏంటని సీరియస్ అయ్యారంట. దానికి సంబంధించి వి.హనుమంతరావుని గాంధీ భవన్ కి పిలిపించి మందలించారన్న టాక్ వినిపిస్తోంది.అదలా ఉంటే సిఎం రేవంత్ రెడ్డి సైతం మంచి మైక్‌లో చెప్పాలని.. చెడు చెవిలో చెప్పాలని విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొన్నారు. బహిరంగంగా పార్టీ లైన్ మాట్లాడితే సహించేది లేదని ఆయన ఇచ్చిన ఆ ఇండికేషన్ హాట్ టాపిక్‌గా మారింది. సీఎం అలా చెప్పడం.. మీనాక్షి నటరాజన్ పార్టీ లైన్ దాట్టొదు అని, ఎవరి పని వారు చేయాలని క్లియర్‌గా స్పష్టం చేయడం. దానికి తగ్గట్లే రాగానే తీన్మార్ మల్లన్నపై వేటు పడటంతో కాంగ్రెస్ నేతలు అలర్ట్ అవుతున్నారంట. సీనియర్ నాయకుడు వీహెచ్ మీటింగ్ పై ఆమె సీరియస్ అవ్వడంతో.. ఇక ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే పార్టీలో తమ పప్పులు ఉడకవని నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఏది ఏమైనా తెలంగాణ కాంగ్రెస్‌కి మంచి రోజులు వచ్చాయని, అందరికీ క్రమశిక్షణ అలవడుతుందని సీనియర్లు

# అడ్డగోలుగా ఎర్రమట్టి తవ్వకాలు

**వరంగల్‌ప్రజాబలం ప్రతినిధి: మార్చి 10,** ఊరికి చెరువులు ఎంతో ఉపయోగకరమని భావించిన పెద్దల ఆశయాలకు భంగం కలిగించే రీతిలో చెరువులలోని మట్టి, ఎర్రమట్టి, మొరం దందా కొనసాగుతోంది. చెరువులలో మట్టి పూడిక తీయడానికి జిల్లా అధికార యంత్రాంగం నుంచి అనుమతులు తీసుకొని, మార్గదర్శకాల మేరకు మాత్రమే మట్టి తవ్వకాలు చేపట్టాలని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని స్థానికంగా ఉన్న సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పల్లె ప్రజానీకానికి తీరని శాపంగా మారుతుంది.సమాజానికి విఘాతం కలిగించే సందర్భం ఏదైనప్పటికీ, కట్టడి చేయాల్సిన పోలీస్ యంత్రాంగం, పంచాయతీరాజ్ శాఖలు కల్లుండి కబోది లాగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో నిత్యం మట్టి, ఎర్ర, మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నిరాటకంగా సాగుతుంది.తాజాగా మండలంలోని ఆదివారం పేట గ్రామపంచాయతీ కి చెందిన ఎర్ర చెరువులో మట్టి, ఎర్రమట్టి, మొరం తవ్వకాలను చేపడుతున్నారు. మండలంలోని ధన్వాడ జాధరావు పేట రోడ్డు పనులు చేస్తున్న పీడీఆర్ సంస్థ ఈ చెరువు నుండి మట్టి తరలిస్తోంది. ఉదయం సాయం సంధ్య వేళలో గత నెల రోజుల నుండి ఇష్టారీతిన మట్టి తరలింపు జరుగుతోందని గ్రామస్తులు తెలిపారు.రహదారుల నిర్మాణానికి ఇరు ప్రక్కల సైడ్ బర్మలను ఏర్పాటు చేయడానికి మట్టి అవసరం ఏర్పడుతుండగా, సదరు కాంట్రాక్టర్లు అందుబాటులో గల అడవుల్లో లేదా చెరువుల్లో మట్టిని తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుల్లోని మట్టిని తవ్వడానికి ముందస్తు అనుమతులు తప్పనిసరి.చెరువు పరిస్థితుల నేపథ్యంలో పూడిక మట్టి లాగా తీయడానికి మాత్రమే అవకాశాలు ఉండగా, అందుకు విరుద్ధంగా జెసిబి ప్రోక్లైన్ల ద్వారా గోతుల మాదిరిగా తవ్వుతూ, భారీ టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు జరుగుతోంది. చెరువులో మట్టి తీయడానికి మూడు నాలుగు ఫీట్ల లోతుతో సమాంతరంగా మట్టి తవ్వకాలు చేపట్టాలని మార్గదర్శకాలు పేర్కొంటుండగా, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన పంచాయతీ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు పత్తా లేకుండా పోవడంతో మోరం దందా నిర్వాహకులకు ఆడింది ఆట.. పాడింది పాటగా సాగుతోంది.కాంట్రాక్టర్లు మట్టి తవ్వకాలు చేపడితే ప్రభుత్వానికి రాయల్టీ రూపేనా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ పట్టనట్లుగా అడ్డు అదుపు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు కాంట్రాక్టర్లు సైతం మట్టి తరలింపు యదేచ్ఛగా కొనసాగుతోంది. ప్రజా అవసరాలకు భిన్నంగా కొనసాగుతున్న కార్యకలాపాలను అదుపు చేయాల్సిన పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తూ మిన్నకుండి పోతుందా అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.చెరువులలో పెద్దపెద్ద గోతులు ఏర్పడడం వల్ల వర్షాకాలంలోని నీరు గుంతలలో నిలువ ఉండి, చెరువు కింది ఆయకట్టుకు ప్రయోజనం లేకుండా పోతుందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూము మత్తడి ద్వారా నీటి సరఫరా కావాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ చెరువులలో ఏర్పడిన నూతుల మాదిరిగా తలపిస్తున్న గోతుల వల్ల రాబోయే రోజుల్లో నీటి నిల్వలు ఉన్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి.నీటి గుంతలలో పడి చిన్నారులు, చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన జాలర్లు, పశువులు ప్రమాదాలు ఎదుర్కొన్న సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం సంబంధిత శాఖలు చెరువులలో మట్టి, ఎర్ర మట్టి, మొరం దందాలను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.చెరువులలో మట్టి తవ్వకాల వల్ల ముందు ప్రమాదాలు సంభవించకుండా, భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించాలని, అందుకు అనుగుణంగా నిరంతరం సదరు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి, ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రజావాణి అర్జీలకు...

## గుణాత్మక పరిష్కారం చూపాలి.

### -టైం బౌండ్ లో ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలి.

### 60 దరఖాస్తులు స్వీకరణ, ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజ్.




**మార్చి,10, మెదక్ ప్రజాబలం ప్రతినిధి :-**ప్రజావాణి అర్జీలకు...గుణాత్మక పరిష్కారం ( %ుఖుశ్రీఉఎ శీట ణఱంజూశీయుశ్రీ%) చూపాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ జిల్లా అధికారులకు సూచించారు. టైం బౌండ్ లో ప్రజా ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలన్నారు.

మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశి%శీ%చారు. ప్రజావాణికి (60) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం కేసులో నేరస్తునికి జైలు శిక్ష




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 10** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతికి కారణమైన కేసులో నేరస్తునికి మంచిర్యాల మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధించినట్లు మందమర్రి పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 సంవత్సరంలో మంచిర్యాల నుండి మందమర్రి వైపుకి బైక్ మీద వెళ్తున్న మందమర్రి పోలీస్ కానిస్టేబుల్ జక్కని శ్రీధర్ తండ్రి పేరు లక్ష్మయ్య ను మందమర్రి నుండి మంచిర్యాల వైపు వెళ్తున్నటువంటి లారీ నెంబర్ %ూూా 20ూా% 9549 అను లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొనడంతో బైక్పై ఉన్నటువంటి వ్యక్తి అక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. మృతుని తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి మందమర్రి ఎస్సై తుకారాం కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం15 మంది సాక్షులను విచారించి నిందితుడిపై చాట్ చేయడం ఫైల్ చేయడం జరిగిందన్నారు. నిందితుడిపై వచ్చినటువంటి ఆరోపణలను మొదటి అదనపు జ్యుడీషియల్ జడ్జ్ సాక్షుల వాదనలు విన్న అనంతరం మేజిస్ట్రేట్ నిందితుడు అయినటువంటి శేరి సుధాకర్ రెడ్డికి 18 నెలల జైలు శిక్షతో పాటు 8000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని తెలిపారు. నిందితుడిపై వచ్చిన ఆరోపణలను న్యాయస్థానంలో రుజువు చేయుటకు సాక్షులను ప్రవేశ పెట్టి తన వాదనలు వినిపించి నేరన్ని రుజువు చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు మధుసూదన్ మరియు సురేందర్ వీరితో పాటు లైజనింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు లను మంచిర్యాల డీసీపీ అభినందించారు.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ని వెంటనే ఏర్పాటు చేయాలి





## మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రంలో రైతులతో కలిసి ధర్నాలో పాల్గొన్న అల్లోల

**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.**.సోన్ మండలం పాక్ పట్ల గ్రామంలో ఇదివరకు శంకుస్థాపన చేసిన ఆయిల్ ఫ్యాక్టరీని త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు రైతు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటును స్థానిక ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని మండిపడ్డారులి వెంటనే ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ప్రారంభించి రైతులను ఆదుకోవాలన్నారు. కలెక్టర్ గారికి మెమోరాండం ఇచ్చారు పెద్ద ఎత్తున రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్పీ చెన్నూరి రూపేష్ కి ప్రేమ పూర్వక వీడ్కోలు

## సంగారెడ్డి జిల్లాతో నాకున్న అనుబంధం ఎప్పటికీ మరచిపోలేనిది




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 10(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు విధాయి పరేడ్ నిర్వహించడం జరిగింది,జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించిన ఎస్పీ చెన్నూరి రూపేష్,జిల్లాలో మెరుగైన సేవలను అందించడంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతగానో ఉందని, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు,ఎస్పీగా నా మొదటి పోస్టింగ్ సంగారెడ్డి జిల్లా అని,సంగారెడ్డి జిల్లాతో నాకున్న అనుబంధం ఎప్పటికీ మరచిపోలేను అన్నారు. అధికారులను,సిబ్బందిని ఎవరినైనా మందలించిన అది డ్యూటిలో భాగమేనని అన్నారు. క్యాంప్ కార్యాలయం సిబ్బంది నన్ను అమ్మలా చూసుకున్నారని గుర్తు చేశారు.అనంతరం పుష్ప గుచ్ఛములతో అలంకరించిన పోలీసు వాహనంలో ఎస్పీ మరియు వారి కుటుంబ సభ్యులను పరేడ్ గ్రౌండ్ నుండి కార్యాలయ ఆవరణ వరకు తీసుకురావడం జరిగింది,ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, ఎఆర్ డీఎస్పీ నరేందర్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే కు ఘనంగా నివాళులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 10**:సావిత్రిబాయి పూలే వర్ధంతిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న, ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించింది. సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన మహిళా హక్కుల కోసం విశేషం కృషి చేసిన. సావిత్రిబాయి పూలే 1890 వ, దశకంలో ప్లేగు బారిన పడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించింది. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు రెండువేల మంది పిల్లలకు అన్నం పెట్టింది చిన్నపిల్లలను తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడింది చివరకు ఆ ప్లేగు వ్యాధి సోకి ఆమె మార్చి 10, 1890లో మరణించడం జరిగిందని, ఆమె చేసిన సేవలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాల్ రావు, తాజుద్దీన్, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, ఏదులపురం రాజు, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, మేడగోని శంకర్, ప్రసాద్, సతీష్, ఐలయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం మార్చి10:** నాచారం డివిజన్ శ్రీరామ్ నగర్ లో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆద్వర్యంలో విగ్రహ ప్రతిష్ట చేసి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమలో ముఖ్య అతిధి గా రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు బేతి సుభాష్ రెడ్డి లు పాల్గొని పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, శ్రీ రామ్ నగర్ కాలనీ వాసులు బిజెపి సీనియర్ నాయకులు వై సత్యనారాయణ రావు, డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, మాజీ అధ్యక్షులు ప్రకాష్, జిల్లా నాయకులు రాగిరి మోహన్, అంపాలా అనిత పద్మ రెడ్డి, బేక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, అభిషేక్ గౌడ్, ఉదయ్ కిరణ్, ప్రతాప్, వెంకటేష్ గౌడ్,సాయి గౌడ్, వరలక్ష్మి, పార్వతి, వెంకటేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఏఐటియూసి కార్యాలయంలో ట్రేడ్ మెన్స్ సమావేశం




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 10** :మందమర్రి ఏరియా ఏఐటీయూసీ ఆఫీస్ శుక్రవారం రోజు జరిగిన ట్రేడ్ యూనియన్ సమావేశం జరిగింది. సింగరేణి యాజమాన్యం సి అండ్ ఎండి బలరాంతో గుర్తింపు కార్మిక సంఘం నాయకుల మధ్య నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ట్రేడ్ మేన్స్ కి కుడా సూపర్వైజర్స్ లాగా షుటబుల్ జాబ్ ఇచ్చుటకు అంగీకరించారని దీనికి కృషి చేసిన సిపిఐ కొత్తగూడెం శాసనసభ్యులు ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావుకి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యకి ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ కి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులకు మందమర్రి ఏరియా ట్రేడ్స్ మేన్స్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్స్ మెన్ నాయకులు టేకుమట్ల తిరుపతి, ఎన్. రాజ్ కుమార్, భాస్కర్, కె. వేణు, జి. రాజశేఖర్, ఎం.డి ముస్తాఫ్ అలీ, జగన్మోహన్ ఎస్. శ్రీనివాస్, లెక్కల రాజేష్, రాజేష్ కిరణ్, అనిల్, మహేష్, అన్వేష్ లు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి 153 దరఖాస్తులు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -10(ప్రజాబలం ప్రతినిధి**పజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 62, సిరిసిల్ల మున్సిపల్ 22, సెస్ 3,

ఉపాధి కల్పన శాఖకు 11, మైన్స్ 5, జిల్లా వైద్యాధికారి 3, వ్యవసాయ శాఖకు 2, ఎల్ డీ ఎం 1, ఈఓ వేములవాడ 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి కి 8, డీపీఆర్ఈ 2, ఎస్డిసీ 3, విద్యా శాఖకు 5, ఎంపీడీవో గంభీ రావు పేటకు 3, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, చందుర్తికి 2,, ఎస్ సీ కార్పొరేషన్ కు 3, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, ఎంపీడీవో వేములవాడ రూరల్, బోయినపల్లి, తంగల్ల పల్లి, ముస్తాబాద్ కు 1, ఎస్పీ ఆఫీస్, సీ పీ ఓ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, నీటి పారుదల శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 10 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మార్చి-10 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే,తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# గ్రామ ప్రజల క్షేమమే మా లక్ష్యం

## పంచలింగాల్ గ్రామ సెక్రెటరీ



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 10 (ప్రజా బలం)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత వీధి దీపాలు తడి చెత్త పొడి చెత్త వేసేందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా నిరంతరం కార్యక్రమాలు జరుగుతున్నాయని గ్రామ సెక్రెటరీ సాయికిరణ్ తెలిపారు అదేవిధంగా డోర్ టు డోర్ గ్రామ ప్రజలను కలవడం జరుగుతుందని తెలిపారు గ్రామంలో ఉన్న ఏ సమస్య అయినా తన వంతు కృషితో ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా కృషి చేస్తున్నారని గ్రామ ప్రజలు కూడా సంతోషంగా వ్యక్తపరిచారు

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 10 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి రాష్ట్రంలో 11600 కోట్లు నిధులు మంజూరు కాగా మన మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలోని రెబ్బనపల్లి గ్రామంలో గల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు కేటాయించినందుకు
దండేపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, సంబరాలు జరుపుకున్న మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు చెయడం సోమవారం జరిగింది,
ఈ సందర్భంగా నాయకులకు మాట్లాడుతూ...ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు 200 కోట్లు రూపాయలు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ,మన మంచిర్యాల నియోజకవర్గానికి కృషి చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,మాజీ ఎంపీటీసీ గడ్డం త్రిమూర్తి,మాజీ వైస్ ఎంపీటీసీ ఆకుల రాజేందర్, ఎంపీటీసీ లు,ముత్యాల శ్రీనివాస్,తోట మోహన్,ముత్తె రాజయ్య, సీనియర్ నాయకులు గడ్డం రామచందర్,ముత్తే నారాయణ, చుంచు నగేష్, మండల అధ్యక్షుడులు,అక్కల వెంకటేశ్వర్లు,పింగళి రమేష్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం,మార్కెట్ కమిటీ వైఎస్ చెర్మన్ ఎండీ ఆరిఫ్,అంకతి శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు తుమ్మల నరేష్, మున్సిపాలిటీ నాయకులు, మాజీ ఎంపీటీసీ లు, సర్పంచులు,వార్డ్ మెంబర్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తేవాలి -తహసిల్దార్ కు బీఎస్పీ నాయకుల వినతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 10**మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రం మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మందమర్రి తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగల హాల్ ఎనిమిది సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉంది, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన హ్యాపీ హెూమ్స్ పేరిట నిర్మితమైన గదులు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నప్పటికీ నిరుపయోగంగా ఉన్నందున ఈ రెండింటిని ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో మందమర్రి తహసిల్దార్ ఎమ్మార్వో పి. సతీష్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ మండల అధ్యక్షుడు ఎండి మతిన్ ఖాన్ నాయకులు ఐలోని రాజు ప్రజాసంఘాల నాయకులు రామ్సాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు క్రీడా పోటీలలో పాల్గొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** సోమవారం కొండాపూర్ సమీపంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా పోటీల కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,
క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని ప్రదర్శించి విజయాలను సాధించాలన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో మాహిళలు సమాన హక్కులు పొందాలని, క్రీడల్లోనూ వారిది విశేషమైన స్థానం అని అన్నారు. ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు క్రీడలు ఎంతో మేలు చేస్తాయని,మహిళా శక్తిని అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్ మహిళలతో కలిసి చెస్, క్యారం, టెన్నిస్ ఆటలను ఆడారు. వివిధ క్రీడా విభాగాల్లో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణ,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళలు,నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్,పోతన్న, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## తూప్రాన్ లో ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ ను ప్రారంభించిన సి.ఐ. రంగ కృష్ణ.






**గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, మార్చి,10. ప్రతినిధి.** మెదక్ జిల్ల తూప్రాన్ పట్టణంలో మహిపాల్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్.కే.ఎలక్ట్రిక్ బైక్ షోరూమ్ ను పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ, ఎస్. ఐ2 యాదగిరి తో కలిసి సోమవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఎలక్ట్రిక్ బైక్ ను స్టార్ట్ చేసి నడిపించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ రంగ కృష్ణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా డీజిల్, పెట్రోల్ వాహనాలు పూర్తిగా అంతరించి పోయి కాలుష్య నివారణ కోసం అందరూ ఎలక్ట్రిక్ చార్జింగ్ బైక్ లను వాడుతారని తెలిపారు. డీజిల్ పెట్రోల్ వాహనాల వల్ల విపరీతమైన పొగ వచ్చి కలుషితమైన కాలుష్యం పొగ వెదజల్లి మానవుల జీవన విధానానికి అవరోధం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ ఐ 2 యాదగిరి, మహిపాల్ గౌడ్, షోరూమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా షర్ఫుద్దీన్




**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -10(ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) గా షర్ఫుద్దీన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు జిల్లా పంచాయతీ అధికారులను బదిలీ, అలాగే డివిజనల్ పంచాయతీ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో హన్మకొండ జిల్లా పరకాల డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న షర్ఫుద్దీన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను శుక్రవారం కలిసి విధుల్లో చేరారు.

## ప్రధమ బహుమతి సాధించిన బాడీ బిల్డర్ కి సన్మానం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 10:** మంచిర్యాల జిల్లా నస్పూర్ లో తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో సుమారు 100 మంది పైగా జిల్లాల నుంచి పోటీ దారులు పాల్గొనగా మందమర్రి చెందిన అక్షయ్ 70 వెయిట్ విభాగంలో మొదటి బహుమతి సాధించిన సందర్భంగా మందమర్రి పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద తిరుమలరెడ్డి, రాయబారపు కిరణ్, బియ్యపు రవికిరణ్ యాదవ్ మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జిలు సురేందర్, అన్వేష్, పసునూరి రాము, మణిదీప్, చింటూ, ఆంజనేయులు తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసులలో పరిహారం పంపిణీ 46 మందికి 36 లక్షల 87వేల 500 లు బ్యాంక్ ఖాతాల్లో జమ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -10(ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల కింద నష్ట పరిహారం పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో నమోదైన ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల ఆధారంగా మొత్తం 46 మందికి రూ.36,87,500 పరిహారం వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ప్రకారం ముస్తాబాద్ మండలంలో 3, కోనరావుపేట మండలంలో 6, వేములవాడ అర్బన్, రూరల్ మండలంలో 12, సిరిసిల్ల మండలంలో 5, చందుర్తి మండలంలో 3, బోయినపల్లి మండలంలో 4, తంగళ్లపల్లి మండలంలో 5, గంభీరావుపేట మండలంలో 2, ఎల్లారెడ్డిపేట మండలంలో 2, ఇల్లంతకుంట మండలంలో 3, జగిత్యాల జిల్లాలో ఒకరికి పరిహారం పంపిణీ చేసినట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో వివరించారు.

# చిందులు త్రొక్కిన యువత



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 10 మార్చి 2025** భారత దేశం 2025 క్రికెట్ ఛాంపెయిన్ అయిన శుభ సందర్భములలో అర్ధరాత్రి చిందులు వేస్తూ టపాకాయలు పెలుస్తు బైక్ ర్యాలీ నిర్వహించిన మణికొండ పుపాలగూడ యువత కిరణ్, జ్ఞానేశ్వర్, అంజనీ, రిషికేష్, ప్రహ్లాద్, అనిల్, విహాన్, సాన్వి, దృవాన్ష్, ప్రణవ్, ప్రణీత్, ఉదయ్, సిద్దేశ్ తది తరులు.

# క్రీడారంగాలలో యువత మహిళలకు ప్రోత్సాహం









**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 9 మార్చి 2025** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జాతిపిత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు 17 ఫిబ్రవరి పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆద్వర్యంలో రాజేంద్రనగర్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పెద్ద మంగళారంలో గల హాట్ స్పాట్ క్రికెట్ గ్రౌండ్ లో కే.సి.ఆర్ ట్రోఫీ మొదలు పెట్టడం జరిగిన దరిమిలా బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లొల్ల కార్తీక్ రెడ్డి పుట్టిన రోజు 1 మార్చి రోజున ఫైనల్ ఆట ఆడడం జరిగినదని, ముమ్మందు యువతకు, మహిళలకు అన్నిరకాల క్రీడారంగాలలో ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి ట్రోఫీలను జరుపడానికి యోచన చేస్తున్నట్లు ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపినారు. కే.సి.ఆర్ క్రికెట్ ట్రోఫీలో మొదటి స్థానం కైవసం చేసుకున్న ఆల్ఫా 11 టీం శ్రీకాంత్ కు 75,000, రెండవ స్థానం 50,000 లు ఆరోలియా అవేంజర్స్ టీం అజయ్ కి మరియు జై హనుమాన్ 11 టీంకి మూడవ స్థానం 25,000 రమేష్ తో పాటు సిరీస్ ప్రథమ ఆటగానిగా దీపక్ సింగ్, బ్యాట్స్ మ్యాన్ గా రమేష్ సింగ్ సాధించారని అట్లాగే ఆల్ఫా 11 టీం వారిలో బెస్ట్ బౌలర్ మనోజ్ కాగా, బెస్ట్ ఫీల్డర్ రఘులకు, బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి కర కమలములచే ఆదివారం రోజున విజేతలకు ట్రోఫీలు అందజేయడం జరిగినదని, ఇట్టి కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, సుమన్, రామసుబ్బ రెడ్డి, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, శ్రీనాథ్, భానుచందర్, సుమనళిని, కందాడ ప్రవీణ్, కృపాకర్, మహేందర్, రమణ మూర్తి, హూసేన్, తిరుపతి, సాగర్, మోనిష్, బిందు, అనుషా, అన్ను, సంధ్య తది తరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్రంలోనే పేరు గాంచిన వనస్థలి పురం నందు గల ఎన్.జి.ఓ కాలనీలోని సర్ధార్ వల్లబ్ భాయ్ పటేల్ బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్ లో మధు, రాజుల ఆద్వర్యంలో వెటరన్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీ ఆటలు ఆడడం జరిగినది, అందులో 16 జట్లు పాల్గొనగా మొదటి స్థానం హెచ్.ఏ.ఎల్ బాల్ బ్యాడ్మింటన్ హైదరాబాద్ వారు కైవసం చేసుకోగా, రెండవ స్థానం హనుమకొండ బాల్ బ్యాడ్మింటన్ వారు సాదించగా మణికొండ బాల్ బ్యాడ్మింటన్ టీం మూడవ స్థానంకు సరిపెట్టుకొని రావడం జరిగినదని, ఈ సందర్భముగా మణికొండ క్రీడాకారుల టీం కెప్టెన్ శ్రీనివాస్ రావు, మేనేజర్ హరి హర నాథ్ రెడ్డి, శాస్త్రి, అప్పల రాజు, రమేష్, రామ్ రెడ్డిలకు ఇతోచిత స్వాగత సత్కారాలు చేయడం జరిగినదని చీఫ్ పాట్రాన్ ఆలస్యం నవీన్ కుమార్, ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు తెలియ చేసినారు.

# సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మణికొండ ప్రజానీకం.








**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 10 మార్చి 2025** గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్ సోమవారం రోజున భారత రాష్ట్ర సమితి మణికొండ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో స్థానిక నాయకులు గుట్టమీది నరేందర్, కుంభగల్ల ధనరాజ్, బొమ్ము ఉపేందర్నాధ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, సుమనళిని, భాను చందర్, బొడ్డు శ్రీధర్ తది తరులు కలసి పుప్పాలగూడ ప్రాంత%శీ%లోని వినాయక్ నగర్ ఫేస్ 2 పరిసర ప్రాంతాలలో తిరిగి స్థానిక సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ గావించడం జరిగినది. తెలంగాణ రాష్ట్రం లోనే పేరుగాంచిన మణికొండ పరిధిలో కడు దీన స్థితిలోని రహదారులు, చెత్తా చెదారంలతో నిండి ఉన్నందున పర్యవసానంగా దోమల బెడదతో ప్రజలందరూ అనారోగ్యం పాలవుతున్నారని, దానికీ తోడు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందువలన పొంగి పొర్లుతూ దుర్గంధంతొ బాధపడుతున్న ప్రజల దీన స్థితికి దిక్కు తోచడం లేదని, భూగర్భ జలాలు అడుగంటి బోరింగ్ లలో నీరు లేక నీటి ట్యాంకర్లపై ఆధార పడవలసిన ప్రస్తుత తరుణంలో యున్న ప్రజలు, విద్యార్థుల పరీక్షల సమయంలో పద్ధతీ పాడు లేకుండా కరెంట్ కట్టింగ్లతో ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక తల్లి తండ్రులు ఆవేదనతో తెలియ పరచినారు. కావున సంబంధిత అధికారులు సమస్యలపై వెంటనే స్పందించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని బీ ఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేయడం జరిగినది.

# రాయల్ పికిల్స్ ఇంటర్నేషనల్ బ్రాండ్,నూతన షోరూం ప్రారంభించిన దయాకర్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి మార్చి10 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలో స్థానిక బైపాస్ రోడ్ లో గల బ్యాంక్ కాలని నందు రాయల కృష్ణవేణి రాయల్ పికిల్స్ ఇంటర్నేషనల్ బ్రాండ్ నూతన షాప్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి ఈ సందర్భంగా అన్ని రకాల క్వాలిటీ పచ్చళ్ళు దేశ,విదేశాలకు సప్లై అందించే విధంగా ఉండాలన్నారు పచ్చళ్ళు వ్యాపారం దిన దిన అభివృద్ధి చెంది దేశ విదేశాల్లో మంచి పేరు రావాలని ఆక్షేపించారు నాణ్యమైన రుచికరమైన వేజ్ నాన్ - వేజ్ పచ్చళ్ళు తక్కువ ధరలకు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు

ఈ సందర్భంగా ప్రోప్రైటర్ మాట్లాడుతూ త్వరలో మరి కొన్ని బ్రాంచ్ లు ప్రారంభించేందుకు రాయల్ పికిల్స్ వారు సిద్ధంగా ఉన్నారు అని రాయల కృష్ణవేణి తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు




# మణికొండ రవళి వెల్నెస్ సెంటర్లో మహిళాదినోత్సవ వేడుకలు



**రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 8** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వారోత్సవాలలో భాగంగా సోమవారంనాడు మణికొండలో గల రవళి వెల్నెస్ సెంటర్లో మహిళలందరూ చాలా ఉత్సాహంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు.

ఈ సందర్భంగా గత సంవత్సరము నుంచి ఈరోజు వరకు జీవన విధానాన్ని మార్చుకొని ఆరోగ్య నియమాలు పాటిస్తూ శారీరకంగా మానసికంగా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకున్నటువంటి వివిధ రంగాలకు చెందినటువంటి పలువురి మహిళలను సీనియర్ ట్రైనర్ రవళి కమ్మని గారు పూల చెట్లని బహూకరించడం సత్కరించడం జరిగింది జరిగింది.

ఈ సందర్భంగా రవళి గారు మాట్లాడుతూ ఒక మహిళ తను ఆరోగ్యంగా ఉంటూ తన కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకున్నప్పుడు ప్రతి కుటుంబం ఆర్థికంగా కూడా బలపడుతుంది అని మహిళల ఆరోగ్య ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రవళి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల రోజులు మహిళలకు ఉచిత ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ప్రజాబలం ప్రతినిధి తేది.10.3.2025. ములుగు జిల్లా.** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన జిల్లా లో ఉన్న సందర్భంగా ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



బుదవారం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామమునకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుంటారని అన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పరిశుద్ధ పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ములుగు, తాడ్వాయి మండలంలఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎం పీలు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా పరితోష్ పంకజ్ ఐపియస్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 10(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీ గా భాద్యతలు స్వీకరించిన పరితోష్ పంకజ్ ఐపియస్,ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు,ఈయన 2020 బ్యాచ్ కు చెందిన ఐపియస్. స్వస్థలం ఆరా పట్టణం, బోజ్పూర్ జిల్లా, బీహార్ రాష్ట్రం. గతంలో భద్రాచలం అదనపు.ఎస్పీ గా, భద్రాద్రి కొత్తగూడెం ఓ.యస్.డి గా భాద్యతలు నిర్వర్తించారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ డ్యూటి పరంగా లేదా పర్సనల్ గా ఎలాంటి సమస్యలున్నా నేరుగా నా దృష్టికి తీసుకురాలని,సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు,తమకు కేటాయించిన విధులను సక్రమంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు,స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని,వారి సమస్యను ఓపిగ్గా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు,సివిల్ తగాదాలలో తల దూర్చకూడదని,చట్టానికి అనుగూణంగా నడుచుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.శాంతి భద్రతల రక్షణలో 24. గంటలు జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని,ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయమై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అల్లరి మూకలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు,జిల్లాలో క్రిమినల్, యం.ఓ నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, ఎ.ఓ ఇ. కళ్యాణి, డియస్పీ లు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్ మోహన్ రెడ్డి, వెంకట రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్ డియస్పీ నరేందర్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్-ఇన్స్పెక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఆఫీస్ లో ప్రజావాణి ప్రారంభం

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

## లక్షెట్టిపేట తహసీల్దార్ దిలీప్ కుమార్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 10 :** ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్షెట్టిపేట తహసీల్దార్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం ప్రజావాణిని ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజావాణిలో ప్రజల నుండి పలు దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు.ప్రజలకు భూసమస్యలతో పాటు ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉన్నా ప్రజావాణిలో దరకాస్తూ చేసుకుంటే తక్షణమేఆ దరకాస్తును సంబంధిత అధికారిచే పరిశీలించి సమస్య పరిస్కారం చేయడం జరుగుతుందన్నారు.ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని,ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎంపీడీవో ఎన్ సరోజ,ఎస్సై సతీష్,ఏవో శ్రీకాంత్,ఎంపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వాహనాలకు అడ్డాగా జోగిపేట్ ఆర్టీసీ బస్టాండ్

## ఆర్టీసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి


## పట్టణ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 10 ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా:అందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలోని ఉన్నటువంటి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం ప్రైవేట్ వాహనాలకు అడ్డాగా మారిందని, అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్, ఆకుల, చిట్టిబాబు ఆరోపించారు, నిన్న ఆదివారం ఆయన బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రైవేటు వాహనాలు నిలపడముతో బస్టాండు ప్రాంగణం మొత్తం ఇరుకుగా మారుతుందని అన్నారు, తక్షణమే ప్రైవేటు వాహనాలను బస్టాండ్ లోనికి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్టీసీ అధికారులకు సూచించారు, ప్రైవేటు వాహనాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అసహనం వ్యక్తం చేశారు, వందల సంఖ్యలో ప్రైవేటు వాహనాలు, బస్టాండ్ లో ఉన్న పార్కింగ్ లో కాకుండా బస్టాండ్ లోపల ఇతర చోట్ల పెట్టడంతో అటు బస్సులు, ఇటు ప్రయాణికులు,తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు, బస్టాండ్ ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని సూచించారు, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి, ఆర్టీసీ, బస్సులకు, ప్రయాణికులకు,ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా, కృషి చేస్తానని ఆయన అన్నారు.

# ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 10:**జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (55 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్డిఒ సాంబశివరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 10 :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల,బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన అంబటి పద్మ తన భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని,తాను గతంలో మహిళా సంఘాల రాష్ట్ర స్థాయి శిక్షకురాలిగా,రైతు సంఘాల శిక్షకురాలిగా, ఎన్నికల సర్వేలో సైతం పని చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన బార్ల కాంతమ్మ తాను ధరణి పోర్టల్లో చేసుకున్న దరఖాస్తును పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన పోతురాజుల పోచయ్య తనకు అక్కలపల్లి గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణి వచ్చిన తరువాత లావుని పట్టాగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన లింగం రేవతి తాను అంగన్వాడీ టీచర్ గా పని చేసి పదవీ విరమణ పొందానని,ఈ క్రమంలో తనకు రావలసిన రిటైర్మెంట్ బెన్ఫిట్స్, ఆసరా ఫించన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.జన్నారం మండల కేంద్రానికి చెందిన సంబారి అంజయ్య తనకు గల పట్టా భూమి నిషేధిత జాబితాలో చూపుతుందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్ద్ గ్రామానికి చెందిన బియ్యాల నిరోష తమ కుటుంబం గత 40 సంవత్సరాలుగా గ్రామ శివారులోని భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని,ఇట్టి భూమికి తమకు అసైన్మెంట్ పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి

## జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 187 ఆర్జీలు




**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, మార్చి 10: ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, పరిష్కారం కై సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయరాదని, ఎప్పటికప్పుడు పరిష్కరించడం పై దృష్టి సారించాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు.




జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 79 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 49, ట్యాక్స్ సెక్షన్ 12, ఇంజనీరింగ్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలకు మూడు చొప్పున, యు.సి.డి, హెల్త్, ఫైనాన్స్ విభాగాలకు రెండు చొప్పున, జోనల్ ఆఫీస్ (కూకట్ పల్లి), శానిటేషన్, ఎలక్ట్రికల్, లేక్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా రెండు ఫిర్యాదులు అందాయి.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 108 అర్జీలు అందగా, అందులో కూకట్ పల్లి జోన్ లో 56, సికింద్రాబాద్ జోన్ లో 13, శేరిలింగంపల్లి జోన్ లో 18, చార్మినార్, ఎల్బీనగర్ జోన్ లలో 10 చొప్పున, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క ఫిర్యాదు అందింది.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్, గీతా రాధిక, పంకజ, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సీపీ పి శ్రీనివాస్, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, వెటర్నరీ చీఫ్ అబ్దుల్ వకీల్, అడిషనల్ సి.సి.పి గంగాధర్, జోనల్ సిపి లు, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, డిప్యూటీ సీఈ పనస రెడ్డి, హౌసింగ్ ఈఈ లు పీవీ రమణ, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆరె కటిక మహాసభను జయప్రదం చేయండి



**కార్వాన్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆరె కటిక మహాసభ హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో మార్చి 11 న సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని అఖిల భారత ఖటిక్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఎస్. విజయ భాస్కర్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకోలెకార్ శ్రీనివాస్ తో కలిసి సోమవారం నాడు విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఈ తెలంగాణ ఆరె కటిక మహాసభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు.విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ కుమార్, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ చకోలెకార్ లక్ష్మీ శ్రీనివాస్,శాసన సభ్యులు,శాసనమండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరె కటికలు పెద్ద ఎత్తున పాల్గొని ఆరె కటికల సమస్యలైన ఆరె కటికలకు కార్పొరేషన్ ఏర్పాటు,కోకాపేట్ లోని ఆరె కటికలకు కేటాయించిన ఎకరం భూమి లో భవన నిర్మాణం,బి.సి.డి నుండి బి.సి.ఏ లోనికి మార్చడం, శాసన మండలి లో ఆరె కటికలకు అవకాశం కల్పించాలి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా జంటనగరాలలోని గౌలిపుర, జియా గూడ, కాచిగూడ, బోయి గూడ కమేళాలను ఆధునికరించి ఆరె కటికలకు కేటాయించాలని ఇంకా అనేక సమస్యల పరిష్కారానికి ఆరెకటిక మహాసభ దోహదం చేస్తుందని విజయ భాస్కర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరె కటికలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పండితాపురం లో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఏపూరి మహేందర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి మార్చి 10 (ప్రజాబలం)** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా ఈనెల 8వ తారీకు నుండి 11 వ తారీకు వరకు జరుగు జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది మరియు సోమవారం నాడు ఊరేగింపు ఉత్సవం జరిగింది ఈ సందర్భంగా సోమవారం నాడు టి పి సి సి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి గ్రామ పెద్దలు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పూజారులతో మేళతాళాలతో ఎదురు వెళ్లి శాస్త్రోక్తంగా ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు తదనంతరం స్వామివారిని దర్శించుకుని, ఖమ్మం జిల్లాలో విశేష ప్రాచుర్యం పొందిన, మా ప్రాంత పురాతనమైన దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దేవాలయ అభివృద్ధి కొరకు




నిధులు మంజూరు చేస్తే బాధ్యత తీసుకుంటానని, స్వామివారి కరుణాకటాక్షాలు వల్ల గ్రామాలు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటున్నామని రాంరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాకతీయుల కాలంలో ప్రతిష్టించబడిన నాటి నుండి సాంప్రదాయపరంగా శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమాలు మహాశివరాత్రి తర్వాత వచ్చే పాల్గొన శుద్ధ ఏకాదశి నాడు జరుపుతున్నామని ఎంతో మహిమగల దేవుడని, ప్రతి సంవత్సరం నాలుగు రోజులపాటు జాతర కార్యక్రమం వైభవంగా జరుగుతుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, రా%శీ% రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు రామకృష్ణ కొంగర మాధవరావు నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యనారాయణ భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, మద్దినేని రమేష్, బ,శీలం పుల్లయ్య, బత్తుల నాగరాజు భూక్యా నాగేంద్రబాబు, దిండిగల శబరినాథ్, దొడ్ల వేణు, బత్తుల వీరబాబు, పసుమర్తి సత్యం, కొమ్మినేని అప్పారావు, ధరావత్ అనురాధ బత్తుల వీరబాబు బత్తుల ఉపేందర్ దండగల దేవేంద్ర దొడ్ల మల్లేశం బండి ఉపేందర్ బండి లక్ష్మీనర్సు, బానోతు రామచంద్రు, మొగిలి శ్రీనివాస్ మరియు తదితరులు భక్త బృందం పాల్గొన్నారు




# ఓపెన్ జిమ్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 10:**మందమర్రి పట్టణంలోనిసింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు పరిశీలించారు. జిమ్ లో మరమత్తు చేయాల్సిన పరికరాలను అతి త్వరలో రిపేరు చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి, సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ ఇన్చార్జి నస్పూరి తిరుపతి లు పాల్గొన్నారు.

# గని కార్మికులు విధులకు విధిగా హాజరు కావాలి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 10** కే.కే 5 గని గైర్హాజరు కార్మికులు విధులకు హాజరు కావాలని నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని కేకే 5 గని ఇంచార్జ్ మేనేజర్ రమేష్ తెలిపారు. సోమవారం కేకే 5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అంతే కాకుండా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడం ద్వారా పరిష్కారానికి మార్గం దొరుకుతుందని అన్నారు . కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో నుండి కార్పొరేట్ కార్యాలయం నుండి గైహాజకు సంబంధించి సర్కులర్ వచ్చిందని తెలిపారు. దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మాస్టర్లు ఉపరి తల కార్మికులు 20 మస్టర్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గైహాజర్ కార్మికులకు ప్రతినెల కౌన్సిలింగ్ ఉంటుందని చెప్పారు. తరచూ విధులకు గైర్హాజరు అయి మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. దీనితో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని దీనిని అర్థం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యం తో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్ఫేస్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పని లేకుండా విధులకు గైహాజరవుతూ అటు వారి కుటుంబాల కు ఇటు సింగరేణి సంస్థకు భారం కావద్దని విజ్ఞప్తి చేశారు. గైహాజర్ కార్మికు లు విధులకు హాజరయ్యేందుకే ఈ అవగాహన కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చెప్పారు. వారిలో మార్పు వచ్చి విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారిని రవళి, ఆఫీస్ సూపరిన్ టెండెంట్ బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారిగా షర్ఫుద్దీన్



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE DISTRICT PANCHAYAT OFFICER, RAJANNA SIRCILLA.

From
Mohd Sharfuddin. B.Sc, B.Ed, L.L.B.
District Panchayat Officer
RAJANNA SIRCILLA.

To
The District Collector (P.W.),
Rajanna Sircilla

No. R1/355/2025-Pts., Dated.07.03.2025.

Sir,

Sub: ESTABLISHMENT – District Panchayat Officer's – Mohd Sharfuddin, Divisional Panchayat Officer, Parkal Division of Hanmakonda District – Redeployed as District Panchayat Officer, Rajanna Sircilla – Orders issued – Joining report submitted -Taken over of Charge - report Submitted- Reg.

Ref: 1. G.O.Rt.No.119, PR&RD (District Estt) Dept. Dt.17.02.2025 of Govt. of Telangana.
2. District Collector (P.W.), Hanmakonda Proc.No.313/A1/2025-1, dt.06.03.2025
3. Joining report of Mohd Sharfuddin Redeployed DPO, Rajanna Sircilla dt:07.03.2025

...

In compliance to the orders issued under references cited, I have Taken over the complete charge of the post of the District Panchayat Officer, Rajanna Sircilla on the After Noon of 07.03.2025 from Sri B.Seshadri, District Rural Development Officer, DRDA & District Panchayat Officer (FAC), Rajanna Sircilla.

The Certificate of Transfer of Charge is enclosed herewith.

Yours faithfully,
District Panchayat Officer
Rajanna Sircilla.

Copy submitted to:
The Secretary to Govt. (PR&RD) Dept., Hyderabad
The Director (PR&RE), T.S., Hyderabad
The Additional Collector (LB)s Rajanna Sircilla
The Additional Collector (Revenue), Rajanna Sircilla
The Chief Executive Officer, Zilla Praja Parishad, Rajanna Sircilla.
Copy to:
The Asst. Director of Treasuries, Rajanna Sircilla
The District Audit Officer (State Audit), Rajanna Sircilla
The Superintending Engineer (PR), Rajanna Sircilla
The Superintending Engineer (RWS), Rajanna Sircilla
All the District Officers in the District
All the Revenue Divisional Officers
All the Tahsildars in the District
All the Mandal Parishad Development Officers in the District
All the Mandal Panchayaty Officers in the District
All the G.P Special Officers/Panchayat Secretaries in the District
The Sub-Treasury Officers in the District
The Bank Manager, Br. SBI Sircilla

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి – 10(ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) గా షర్ఫుద్దీన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు జిల్లా పంచాయతీ అధికారులను బదిలీ, అలాగే డివిజనల్ పంచాయతీ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో హన్మకొండ జిల్లా పరకాల డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న షర్ఫుద్దీన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా (రీడిప్లయోడ్) తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను శుక్రవారం కలిసి విధుల్లో చేరారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com